ఆంధ్రప్రదేశ్  శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళ వారం, జూలై 28, 2009

తొమ్మిదవ సమావేశము, సంపుటము IV నంబరు 3

విరోధినామ సంవత్సర శ్రావణ శు. 7.

**TUESDAY, THE 28th JULY, 2009**

**NINTH SESSION, VOLUME IV, NO.3**

**6 SRAVAN, 1931 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ వి. భూపాల్‌రెడ్డి |
| | | శ్రీ వాసిరెడ్డి వరద రామారావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| **సంయుక్త కార్యదర్శులు** | : | శ్రీ డి. శివరావు |
| | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహారావు |
| | | శ్రీమతి వి. ప్రభ |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| **మార్షల్** | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
## మంగళ వారం, జూలై 28, 2009

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము :

విషయం : i) శాసనమండలి కార్యదర్శి / ప్రతేక కార్యదర్శి సభలో ఉండటం గురించి.

ii) వాయిదా తీర్మానము అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు :

3. సభా సమక్షంలో ఉంచిన పత్రములు :

4. అర్జీల సమర్పణ :

5. సభా కార్యక్రమము :

విషయం : స్వల్పవ్యవధి ప్రశ్నల అనుమతి గురించి.

6. 2009-2010 సంవత్సరమునకు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ (కొనసాగింపు) :


*****

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

**2009, జూలై 28 వ తేదీ, మంగళవారము**

తొమ్మిదవ సమావేశపు మూడవ రోజు

(సభ ఉదయం గం.10.00 లకు సమావేశమైంది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభాకార్యక్రమము

### i) శాసనమండలి కార్యదర్శి / ప్రత్యేక కార్యదర్శి సభలో ఉండటం గురించి

శ్రీ మహమ్మద్ జానీ (డిప్యూటి ఛైర్మెన్) : అధ్యక్షా, సెక్రటరీ కాని, స్పెషల్ సెక్రటరీ కాని సభలో ఉండడం లేదు. సభ గురించి ఎవరు బాధ్యత తీసుకుంటారు?

MR.CHAIRMAN: I will discuss with him.

### ii) వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లి) : అధ్యక్షా, ప్రతికూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వర్షా కాలం ప్రారంభమైనా వర్షాలు లేవు. ప్రకృతి వైపరీత్యం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన శూన్య పరిస్థితిని చర్చించాలనే అభిప్రాయంతో వాయిదా తీర్మానాన్ని ఇచ్చాం. వర్షాభావ పరిస్థితుల మీద, పంటల పరిస్థితుల మీద, రైతాంగానికి, ప్రజలకు, వ్యవసాయ కూలీలకు పనులు లేవు కాబట్టి వీటి మీద చర్చించాలని వాయిదా తీర్మానాన్ని ఇచ్చాం.

MR. CHAIRMAN : That is posted. It will be taken up for discussion.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, షార్ట్ డిస్కషన్‌లో అనుమతించండి.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) : అధ్యక్షా, నిత్యావసర వస్తువుల ధరలు సాధారణ మానవుడు ఏ మాత్రం భరించలేని విధంగా విపరీతంగా పెరిగాయి కాబట్టి దీని మీద సభలో చర్చించేందుకు వాయిదా తీర్మానాన్ని ఇచ్చాం. దీనిని అనుమతించాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN : That question is raised by Mr.Nageshwar. Now, Question Hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వ్రాతపూర్వక సమాధానాలు

## ఉయ్యూరు బస్సు డిపో పునరుద్ధరణ

ప్రశ్న నం. 11 (2760)

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్;

గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) కృష్ణాజిల్లా ఉయ్యూరులోని ఆర్‌టిసీ బస్సు డిపో ఇటీవలే తిరిగి పనిచేయడం ప్రారంభించిందన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, డిపో నుండి నిర్వహించబడుతున్న అన్ని బస్సులను పునరుద్ధరించడమయిందా;

ఇ) లేనట్లయితే, ఎప్పటిలోగా వాటిని పునరుద్ధరించడమవుతుంది;

ఈ) షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణం కోసం ప్రయివేటు పార్టీలకు ఆర్‌టిసీ నియంత్రణలోని ఖాళీ స్థలాన్ని కేటాయించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

రవాణా శాఖ మంత్రి (శ్రీ యస్. విజయరామరాజు) :

అ) అవునండి.

ఆ) 26 బస్సులతో 13.2.2009 తేదీ నుండి డిపో పనిచేయడం ప్రారంభించింది. (మూసివేసిన సమయంలోని 50 శాతం బస్సులు) మిగతా బస్సులకు సంబంధించి, ఆయా రూట్లలో సంబంధించిన ట్రిప్పులను ఇతర డిపోలద్వారా నడపబడుచున్నవి.

ఇ) ఉయ్యూరు డిపోలోనే వాటి పునరద్ధరణను రవాణా అవసరాలకు అనుగుణంగా పరిశీలించడం జరుగుతుంది.

ఈ) అటువంటి ప్రతిపాదన ఏదీ లేదండి. కానీ గతంలో 8.4.1999 న అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీచే ఏర్పాటు చేయబడిన రైతుబజారుకు బస్ స్టేషన్ నందు 0.25 ఎకరాల స్థలాన్ని లీజుకివ్వడం జరిగింది. అంతేకాకుండా ప్రయాణీకుల అవసరాల దృష్ట్యా 03.07.2009 నుండి 15' X 25' ఖాళీ స్థలాన్ని ఫాస్ట్ ఫుడ్ సెంటరు కొరకు బహిరంగ టెండర్ల ద్వారా అలాట్ చేయడమయినది.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ (కృష్ణా) : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు 13.02.09 నుండి ఉయ్యూరు బస్సు డిపోను పునరుద్ధరించామన్నారు. ఉయ్యూరు మా స్వగ్రామం కావడాన ఈ రోజు ఉదయం కూడా ఫోన్ చేసి కనుక్కొంటే బస్సు డిపో లాక్ చేసి ఉందని తెలిసింది. కనీసం ఒక్క ఉద్యోగి కాని, ఒక్క బస్సు కూడా లేని పరిస్థితి వుందక్కడ. 13.02.2009 న అధికారులు అక్కడున్న ప్రజా ప్రతినిధులమైన నన్ను కాని, కాంగ్రెస్ ఎం.ఎల్.ఏను కాని ఎవ్వరినీ పిలవకుండా తూతూ మంత్రంగా ఏదో ప్రారంభించామని చెప్పి వెళ్లిపోయారు. ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగి కాని, ఒక్క బస్సు కాని ఉయ్యూరు డిపోలో లేని పరిస్థితి ఉంది. రెండవ అంశం, ఉయ్యూరు నుండి హైదరాబాదుకు 200 మంది ప్రయాణీకులు ప్రయివేట్ బస్సులలో రోజూ 4, 5 బస్సులలో

ప్రయాణం చేస్తున్నారు. ఉయ్యూరు నుండి హైదరాబాదుకు ఆర్టీసీ బస్సులు నడపమని గతంలో ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా బస్సులు వేయనటువంటి పరిస్థితి ఉంది. ప్రయివేటు బస్సులు మాత్రం చాలా బాగా నడుస్తున్నాయి. మూడవ అంశం, విజయవాడ నుండి హైదరాబాదుకు ప్రతిరోజూ దాదాపు 50 స్లీపర్ కోచ్ ప్రయివేటు బస్సులు తిరుగుతున్నాయి. అది చాలా లాభదాయకంగా ఉన్నా ఆర్టీసీ వాళ్లు పట్టించుకోవడం లేదు. ఎందువల్ల పట్టించుకోవడం లేదో మంత్రి గారిని ఒకసారి పరిశీలించవలసిందిగా తమ ద్వారా కోరుచున్నాను.

శ్రీ యస్. విజయరామరాజు : అధ్యక్షా, 9 సంవత్సరాలు వరుసగా నష్టాలను చవిచూడడం వల్ల ఉయ్యూరు బస్ డిపోను మూసివేయవలసి వచ్చింది. అక్కడున్నటువంటి ప్రజా ప్రతినిధుల, ప్రజల యొక్క అవసరాల దృష్ట్యా గౌ. ముఖ్యమంత్రి గారు ఉయ్యూరు డిపోను పునః ప్రారంభించడానికి ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా దీనిని పునః ప్రారంభించడం జరిగింది. అయితే, డిపోను ఇంతకు ముందే మూసి వేయడం వల్ల అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వర్క్‌షాపు మొదలైనవి లేకపోవడం వల్ల కొంత ఇబ్బంది కలుగుతోందని అధికారుల ద్వారా తెలిసింది. అవసరమైన సిబ్బందిని నియామకం చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. సిబ్బంది నియామకం జరిగిన వెంటనే డిపోను పూర్తి స్థాయిలో పని చేయించడానికి తగిన చర్యలు తప్పక తీసుకుంటాం. నా మీద విశ్వాసం ఉంచవలసిందిగా గౌరవ సభ్యులను ఈ సందర్భంగా కోరుచున్నాను. On behalf of the Government I am speaking. మిగతా విషయాలకు సంబంధించి, ఏవైతే ఇతరత్రా ఫ్లీట్ సర్వీసులున్నాయో according to the traffic convenience neighboring depots like Vijayawada, Avanigada neighbouring depots మొదలైన చుట్టుప్రక్కల డిపో బస్‌లను ప్రయాణీకులకు ఎటువంటి అసౌకర్యం, ఇబ్బంది కలుగకుండా గతంలో ఏ సమయానికి బస్సులు నడుపుతున్నామో అదే సమయానికి మిగతా ఫ్లీట్ సర్వీసులను రన్ చేస్తున్నాం. ప్రయివేట్ బస్సులకు సంబంధించి అవి ఏ విధంగా నడుస్తున్నాయి. అనే దానిపై గౌ. సభ్యులు ప్రశ్న వేస్తే అధికారుల నుండి సమాధానం తెప్పించుకొని తెలియచేయగలను.

మిస్టర్ ఛైర్మన్ : రాజేంద్ర ప్రసాద్ గారూ, మినిస్టర్ గారు చాలా లిబరల్‌గా ఉన్నారు. ప్రభుత్వం మీకు అలవెన్స్ ఇస్తుంది. ఆఫీసు ఉంది. పి.ఏని ఇచ్చింది. ఆర్టీసీ అధికారులతో కరస్పాండెన్స్ చేయండి. ప్రయత్నం చేయండి. కానప్పుడే సభకు రండి. ఒక్క డిపో కోసం సభా సమయాన్ని వృథా చేయడం ఏమీ బాగా లేదు.

## PULICHINTALA PROJECT

Q. No. 12 (2495)

DR.RAYAPATI SRINIVAS AND SRI K.S.LAKSHMANA RAO;

Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

a) whether it is a fact that the construction work of Pulichintala Project has been badly delayed: and

b) if so, the reasons therefore and the time by which it will be completed?

MINISTER FOR MAJOR IRRIGATION AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH)

a) No, Sir

b) The woks, were, however, stopped from 22-11-2004 to 11-06-2005 as per the Hon'ble High Court orders for want of Environmental Clearance. After receiving the clearance, the works were resumed from 12-06-2005 onwards. The project is proposed to be completed latest by 2010.

ఉ.10.10

డా. రాయపాటి శ్రీనివాస్ (గుంటూరు) : అధ్యక్షా, పులిచింతల ప్రాజెక్టు కృష్ణా డెల్టా రైతాంగానికి సంబంధించినటువంటి చిరకాలవాంఛ. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నికల సమయంలో చెప్పినట్లుగానే ఎన్నికల అయిన తరువాత పనులు ప్రారంభించడం జరిగింది. మంత్రిగారు చెప్పినట్లు లీగల్ పరంగా కొంత డిలే అయినా2005 నాటినుండి 5,65,000 క్యుబిక్ మీటర్లు కాంక్రీటింగ్ చెయ్యవలసి ఉంది. దానికి గాను ఈనాటికి సుమారు 3,00,000 క్యూబిక్ మీటర్లు మాత్రమే చెయ్యబడింది. నాలుగైదు నెలలు పని బాగా జరిగింది. అంటే ఆరేడు నెలలలో 1,25,000 క్యుబిక్ మీటర్లు వెయ్యడానికి అవకాశముంటే, ఈ సంవత్సరం కేవలం 40,000 అడుగులు మాత్రమే చెయ్యగలిగారు. ఇంకా నలభై శాతం తాకా కాంక్రీటింగ్ చెయ్యవలసి ఉంది. ముఖ్యమంత్రిగారు రెవ్యూ చేస్తున్నారు. కానీ కాంట్రాక్టర్లలో కదలిక రావడం లేదు. నేను టి.జి.వి. కృష్ణారెడ్డిగారు, లక్ష్మణరావుగారు ప్రాజెక్టువద్దకు వెళ్లడం జరిగింది.తరువాత గౌరవ మంత్రిగారితో కలిసి మాట్లాడడం జరిగింది. కాబట్టి మంత్రిగారు సమాధానంలో చెప్పినట్లుగా 2010 సంవత్సరానికి ప్రాజెక్టు పూర్తయ్యేట్లుగా చూడవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు (కృష్ణా, గుంటూరు) : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు 2007జూన్‌లో గుంటూరులో జిల్లాపరిషత్ సమవేశమందిరంలో పులిచింతల ప్రాజెక్టును సమీక్షించారు. ఆరోజు వారిని అభినందిస్తూ తీర్మానం ప్రతిపాదించాము. అప్పుడు వారు 2008వ సంవత్సరం డిసెంబరు 31లోపల ఎటువంటి పరిస్థితులలోనూ పులిచింతల ప్రాజెక్టు పూర్తి అవుతుందన్నారు. కాని ప్రస్తుత పరిస్థితి చూస్తే 5,65,000 క్యూబిక్ మీటర్లు కాంక్రీటుకు గాను నెల క్రిందట 3 లక్షల క్యూబిక్ మీటర్లు కాంక్రీటును మాత్రమే వేయడం జరిగింది. 2009 జనవరి నుండి మే వరకు లక్షా ఇరవై వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేయవలసి ఉంటే కేవలం ఇరవై ఎనిమిది వేల క్యూబిక్ మీటర్లు మాత్రమే కాంక్రీట్ వేయడం జరిగింది. నేను చెప్పేదేమంటే 2010 జూన్ లోపల ప్రాజెక్టు పూర్తి కావాలి. కానీ మేము అక్కడకు వెళ్లి చూసిన దాని ప్రకారం అది పూర్తయ్యే పరిస్థితులలో లేదు. ప్రస్తుతం ప్రాజెక్టును చేపట్టిన శ్రీనివాస ఇంజనీరింగ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ వారు ప్రాజెక్టు పూర్తి చేయటకు ఏ మాత్రం ఆసక్తి చూపడంలేదు. కాబట్టి ఆ కంపెనీ కాంట్రాక్టును తొలగించడం లేక నూతన కాంట్రాక్టరును నియమించడం వంటి చర్యలేమైనా చేపడుతున్నారా అని మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లి) : అధ్యక్షా, పులిచింతల ప్రాజెక్టు ముంపుకు గురవుతున్న రైతులకు నష్ట పరిహారం ఇప్పటివరకు ఎంతమందికి ఇచ్చారనే విషయాన్ని మంత్రిగారిని అడుగుతున్నాను. నాకు తెలిసి ఈ రోజుకు కూడా నిర్వాసితులకు డబ్బులు అందలేదు. అయితే సదరు నిర్వాసితులకు నష్టపరిహారం ఎప్పటిలోగా చెల్లిస్తారో తెలియచేయవలసిందిగా మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : అధ్యక్షా, పులిచింతల ప్రాజెక్టు విషయమై 12 కాలనీలలో నిర్వాసితులను గుర్తించడం జరిగింది. మేళ్లచెరువు మండలంలో ఉన్న నిర్వాసితులకు కోదాడలో స్థలం ఇవ్వడానికి గుర్తించడం జరిగింది. కోదాడ అర్బన్ ప్రాంతం కాబట్టి రైతులకు అదే ప్రాంతంలో భూమిని ఇస్తే వాళ్లు

రైతులుగా వారి పనులను చేసుకుంటారు, అదే వేరే ప్రాంతంలో గనక వాళ్లకు భూమిని ఇస్తే వాళ్లు కూలీలుగా మారే అవకాశం ఏర్పడుతుంది. ఇటువంటి డిమాండ్ మేళ్లచెరువు రైతులవద్దనుండి ఉన్నది సార్. ఇంకా రైతులకు కాంపెన్సేషన్ గురించి కూడా గతంలో మేము డి.ఆర్.సి మీటింగ్‌లో కలెక్టరుగారిని అడగగా, వారు ఇంకా ప్రభుత్వం నుండి రావల్సి ఉందని అన్నారు. ఎన్ని రోజులలో వారికి కాంపన్సేషన్ ఇస్తారో తెలియచేయవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఏ ప్రాజెక్టైనా త్వరగా పూర్తికావలసిందే కాదనడం లేదు కానీ, ఈ ప్రాజెక్టుకు ఇచ్చిన ప్రాధాన్యం తెలంగాణా ప్రాజెక్టులకు ఎందుకివ్వడం లేదు. తెలంగాణా ప్రాజెక్టులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : పులిచింతల ప్రాజెక్టును స్వయంగా పరిశీలించిన మీదట నెక్స్ట్ సీజన్‌లో పూర్తి చేయవలసినటువంటి బాధ్యత తీసుకోవడం లేదనే అభిప్రాయం గౌరవ సభ్యులకు కలిగింది. ప్రస్తుతం పనులు చాలా నిదానంగా జరుగుతున్నాయి, అందుకు అదనపు చర్యలేమీ తీసుకోవడం లేదని సభ్యుల అభిప్రాయం రెగ్యులర్ మానర్‌లో పనులు త్వరగా పూర్తి కావడం లేదు కాబట్టి ప్రభుత్వం చేపట్టబోయే అదనపు చర్యలేమిటో తెలియపరచవలసిందిగా మంత్రిగారిని తమద్వారా అడుగుతున్నాను.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా, పులిచింతల ప్రాజెక్టు మొదటి మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తామని తెలిపారు, ఇప్పుడు మనం ఆరో సంవత్సరంలోకి అడుగుపెట్టాము. కనీసం యాభైశాతం పనులు కూడా పూర్తవలేదు. అక్కడ ఉన్న కాంట్రాక్టరు పనులు కావాలని చాలా ఆలస్యంగా చేస్తున్నట్లు కనబడుతోంది కాబట్టి ముఖ్యమంత్రిగారు కూడా సదరు కాంట్రాక్టరు మీద చర్యలు తీసుకోమని చెప్పినట్లు పేపర్లో చదివాము. కానీ వాస్తవానికి అతని మీద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. పనులలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఆలస్యానికి కారణమైనవారిపై కఠిన చర్యలు తీసుకోవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య (నల్గొండ, వరంగల్, ఖమ్మం) : అధ్యక్షా, పులిచింతల ప్రాజెక్టు ప్రాంతంలో మత్స్యకారులు, పశువులను మేపుకునేవారికి కాంపెన్సేషన్ గురించి ఏమైనా ఆలోచించారా లేక ఇచ్చారా అని మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, ఈ ప్రాజెక్టులో సాంకేతికంగా, పరిపాలనా పరంగా, న్యాయబద్ధంగా వచ్చిన చిక్కులు మరే ఇతర ప్రాజెక్టులోనూ రాలేదు. జాప్యానికి కారణం మొట్టమొదటగా న్యాయ పరంగా చూస్తే హైకోర్టు డైరెక్షన్ వల్ల వచ్చింది..........

(అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : మన అదృష్ట వశాత్తు ఈ సమయంలో ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. మన చర్చ అంతా ఫాలో అవుతున్నారు. చర్చకు కాస్త విలువ వస్తుంది. ప్రభుత్వాన్ని నడిపేది వారు. మినిష్టరుగారు తగ్గ క్లారిఫికేషన్ ఇస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

ఉ. 10.20

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :– హైకోర్టులో వేసిన వ్యాజ్యం ఏదైతే ఉందో శ్రీ వెంకటరెడ్డి రిటైర్డ్ ఛీఫ్ ఇంజనీర్ జెన్కో ఆయన ఈ ప్రాజెక్టుల మీద క్లియరెన్స్‌లు లేవని, ఇవి పనికిరావని, ఇది నిలుపుదల చేయాలని హైకోర్టుకి వెళ్లిన నేపధ్యంలో పిమ్మట పర్యావరణానికి వెళ్ళి వచ్చేంతవరకు దీనిని నిలుపుదల చేయవలసిందిగా హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల వలన ఈ కార్యక్రమం దాదాపు 25 మాసాలు వెనుకబడింది. దురదృష్టం ఏమిటంటే క్రొత్త పద్ధతులలో అవలంబిస్తున్న విధానాల వల్ల, ఆ విధానాలలో క్లారిఫికేషన్స్ కోసం కొంత కాలయాపన చేయడం వల్ల గేట్ల నిర్మాణంలో 22 గేట్లు, 33 గేట్లు ఈ రెండింటి మధ్య వచ్చిన సాంకేతిక వివాదం నేపధ్యంలో పరిష్కరించడానికి దాదాపు 12.04.2005 నుండి 19.07.2006 వరకు పట్టింది. దాదాపు ఇది కాస్త ఇబ్బందికరమైన విషయం. దీనిని పూర్తి స్థాయిలో పరిష్కరించడానికి కేంద్రప్రభుత్వం, కేంద్ర జలవనరుల శాఖ, కేంద్ర జలవనరుల సంఘంలో మండలికి నివేదించడం, వారి పరిశీలన మేరకు చివరగా 19.06.2007లో 24 గేట్లుగా నిర్ధారణ చేసిన తరువాత ఆ కార్యక్రమం ప్రారంభమయింది. ఇది ఇంతటితో అయిపోతే బాగుండేది. కానీ ఈ ఒక్క ప్రాజెక్టులోనే 2003లో ఇచ్చిన టెండరు నిబంధనలో దీనిలో ఏదైనా నిర్మాణ ప్రాంతాలకు, ప్రభుత్వానికి మధ్య వివాదాలు ఏర్పడితే, పరిష్కరించడానికి డీఏబీ అని ఆ క్లాజ్ అగ్రిమెంట్‌లో ఉన్నది. ఆలస్యానికి కారణాలు, సాంకేతిక వివరాలకు బాధ్యత వహించే విధంగా వచ్చిన క్లైములను దృష్టిలో పెట్టుకుని ఈ డీఏబీ ఏర్పాటు చేయడం జరిగింది. డీఏబీ లో 19 అక్టోబరు 2006వ సంవత్సరంలో వేస్తే దాదాపు జనవరి 2007వ సంవత్సరం చివరలో రిపోర్టు వచ్చింది. దీనియొక్క acceptance 2nd November, 2007 న వచ్చింది. ఈ కారణాలు అన్నీ ఒకటైతే, ఏజెన్సీ ద్వారా డీఏబీ రిపోర్టు యాక్సెప్ట్ అయిన తరువాత 31-12-2008 వరకు నిర్మాణం పూర్తి చేయాలనే విషయాన్ని ఒప్పించడం జరిగింది. వారు కూడా ఒప్పుకున్నారు. కానీ ఈ మధ్యలో మరో రెండు కారణాలు మన చేతుల్లో లేనటువంటివి వచ్చాయి. గత సంవత్సరం పనులు జరిగే లోపల సైక్లోన్స్, హెవీ ఫ్లోస్ రావడం వల్ల ఈ క్రాంక్రీటింగ్ వర్క్ పూర్తి స్థాయిలో జరగలేదు. రెండవది పే మెంట్స్ విషయంలో గత సంవత్సరం కొంత ఇబ్బంది జరగడం వల్ల వారు పూర్తి స్థాయిలో చేయలేదనే విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేశారు. 2010 జూన్ నాటికి పూర్తి స్థాయిలో చేయడానికి అంశాల వారీగా ఒప్పందాన్ని తీసుకోవడం జరుగుతున్నది. దానికనుగుణంగా కార్యక్రమాలు పూర్తిచేసే పద్ధతిలో ఉన్నాయి. ఇప్పటివరకూ అన్ని అడ్డంకులు తొలగించిన విషయం వాస్తవం. ఇక పనులు జరపవలసిన అవసరం ఉంది. ఇక disputes రావడానికి అవకాశమే లేదనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఆర్ అండ్ ఆర్ విషయంలో తీసుకునే అంశాల గురించి, మేళ్ళ చెరువులో ప్రస్తావించిన విషయం, కాంపన్సేషన్ ఎన్ని రోజులలో పే చేస్తారన్న అంశం గురించి. వృత్తిదారులకు పేమెంట్ ఇచ్చే విషయంలో ఇప్పటికే 3,4సార్లు దాదాపు 8 గంటలు, 10 గంటలు సమీక్షా సమావేశాలు లబ్ధిదారులతో కూర్చుని చాలా విషయాలు ఎక్కడెక్కడయితే ప్రభుత్వ యంత్రాంగంలో అపరిష్కృతంగా ఉన్నాయో వాటినన్నింటిని పూర్తి చేయడం జరిగింది. దానికి సంబంధించిన నిధులను కూడా విడుదల చేయడం కూడా జరిగింది. పులిచింతల ప్రాజెక్టు జూన్ 2010 నాటికి పూర్తి చేసే స్థాయిలో కార్యక్రమాలు జరుగుతున్న నేపధ్యంలో ఆర్ అండ్ ఆర్ విషయంలో తప్పనిసరిగా ఇదే కార్యక్రమాలు అప్పటివరకూ పూర్తి చేసి నీళ్ళను నిల్వ ఉంచే విధంగా చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా వృత్తిదారుల ఆర్ అండ్ ఆర్ పాలసీలో ఉన్న ప్రమాణాల మేరకు తప్పనిసరిగా వారిని ఆదుకుంటాము.

## నకిలీ డిగ్రీ సర్టిఫికేట్లు

ప్రశ్న నెం.13 (2624)

సర్వశ్రీ విటపు బాలసుబ్రమణ్యం, దాచూరి రామిరెడ్డి, కె.ఎస్. లక్ష్మణ రావు ;

గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఆంధ్రప్రదేశ్‌తో సహా ఇతర రాష్ట్ర దూరవిద్యా విశ్వవిద్యాలయాలు నకిలీ డిగ్రీ ధృవ పత్రాలను చట్టవిరుద్ధంగా జారీ చేస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసా ;

ఆ) అభ్యర్థులకు పోస్టింగ్ ఉత్తరువులను జారీ చేయడానికి ముందు వివిధ యూనివర్సిటీల నుండి జారీ అయిన ధృవపత్రాలను పరిశీలిస్తున్నారా ;

ఇ) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలు, డీమ్డ్ విశ్వ విద్యాలయాల జాబితాను ప్రచురించడమయిందా;

ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

ఉన్నత విద్యా శాఖ మంత్రి (శ్రీ డి. శ్రీధర్ బాబు):

అ) లేదండీ.

ఆ) అవునండీ.

ఇ) మన రాష్ట్ర ఉన్నత విద్యామండలి పరిధిలో రాదు. యూజిసి పరిధి క్రిందకు వస్తుంది. ప్రత్యేకించి డీమ్డ్ విశ్వవిద్యాలయ జాబితాను, యూజిసికి సంబంధించిన వెబ్‌సైట్‌లో యుజిసి వాళ్లు పొందుపరచడం జరిగింది.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం చాలా ప్రతిష్టాత్మకంగా సిబిఎస్ఇ సిలబస్‌తో సక్సెస్ స్కూళ్లు ప్రారంభించిన తరువాత ప్రభుత్వం 35 వేలమంది టీచర్లకు ప్రమోషన్లు ఇచ్చే అవకాశం కల్పించింది. ఒక్కసారి అంత పెద్ద ఎత్తున ప్రమోషన్లు రావడంతో ఎక్కడెక్కడనుంచో అంతే పెద్ద ఎత్తున సర్టిఫికేట్లు కూడా పుట్టుకుని రావడం చాలా బాధాకరమైన అంశం. చాలా స్పష్టంగా యూజీసీ, ఏఐసిటిఇ, డెక్ (డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కౌన్సిల్) మూడు కలిసి 10.05.2007వ సంవత్సరమున 'మేము ముగ్గురము కలిసిన జాయింట్ కమిటీ అంగీకరిస్తే తప్ప, డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లోని డిగ్రీలను అంగీకరించకూడద'ని చెప్పి ఒక మెమోరాండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్‌కి రావడం జరిగింది. దానిపరిధికి లోబడి వచ్చినటువంటివి తప్ప కేవలం డిక్లరెషన్స్ ఇస్తే ఉన్నటువంటి సర్టిఫికేట్లకి అంగీకారం ఉండడానికి అవకాశం లేదు. లేటెస్ట్‌గా ఇంగ్లీషు సర్టిఫికేట్లు కోకొల్లలుగా రావడంతోపాటు చిన్న చిన్న గ్రామాలలో కూడా సిద్ధిపేట లాంటి చోట్ల వినాయక మిషన్‌లాంటివి ఓపెన్ చేసేసి, రాత్రికి రాత్రి పదివేల రూపాయలకు సర్టిఫికేట్లు ఇవ్వడం జరుగుతుంటే, ఈ పరిధి కూడా దాటిపోయి, జూనియర్ లెక్చరర్లు డిగ్రీ కాలేజ్ లెక్చరర్లుగా ప్రమోట్ కావాలంటే ఎం.ఫిల్ కావాలనే నిబంధన పెట్టినందువలన ఎం.ఫిల్ సర్టిఫికేట్లు కూడా విపరీతంగా రావడం జరుగుతోంది. మేము మంత్రిగారిని కోరేదేమిటంటే ఈ సర్టిఫికేట్ల

యొక్క జెన్యూనెస్‌ని నిర్ధారించడానికి మన హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్‌లో ప్రత్యేకంగా ఒక సెల్ ఉండాలని ఈ సందర్భంగా నేను మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను. ఒక నియంత్రణ, ఒక నిర్ధారణ ఉండేటటువంటి మెకానిజం ఏదైనా ఏర్పాటు చేయకపోయినట్లయితే, తప్పుడు సర్టిఫికేట్లు తెచ్చుకున్నటువంటి వారు ...

మిస్టర్ ఛైర్మన్ : యూజీసీ పరిధిలోనికి వస్తుందని చెప్పారు.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం : అధ్యక్షా, ఇది యూజిసి పరిధిలో లేదు. యూజీసీతో పాటు ఒక జాయింట్ యాక్షన్ కమిటీ ఒకటి ఉంది. దాని పరిధిలోకి వస్తుంది. అందువలన యూజీసీ వేటికి పర్మిషన్ ఇచ్చింది, వేటికి ఇవ్వలేదు అనే విషయానికి సంబంధించిన వివరాలు మన దగ్గర లేకపోయినట్లయితే, దీనిని తేల్చడం కష్టమవుతుంది. హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఈ బాధ్యత తీసుకోవాలి. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టు మెంట్ మంత్రిగారు కూడా సభలో ఉన్నారు కాబట్టి ఈ విషయం మీద పెద్ద ఎత్తున విజిలెన్స్ కమిటీని వెయ్యాలనిచెప్పి స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ అభిప్రాయపడుతున్న పరిస్థితుల్లో... ఇది పెద్ద ఇష్యూ క్రింద మారుతుంది. దయ ఉంచి హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ ఈ బాధ్యతను తీసుకోవాలని కోరుతున్నాను. ఆ రూపంలో నిబంధనలు తయారుచేస్తే బాగుంటుంది. లేకపోతే ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యమే దెబ్బతినిపోయేట్లుగాఉంది.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో ఏ రకమైనటువంటి అక్రమాలు జరగడం లేదు అన్నట్లుగా సమాధానం ఉంది. బదిలీల కౌన్సిలింగ్, ప్రమోషన్లు, స్కూళ్ళ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ తరఫున నిజామాబాద్‌లో, హైదరాబాద్‌లో ఒక హోటల్ గదిలోనుంచి, ఈ సర్టిఫికేట్ల విషయం వెలుగులోకి వచ్చి, వారందరినీ రివర్ట్ చేయడం, వారందరినీ ఆపివేయడం జరిగింది, ప్రకాశం జిల్లాలో, ఇంకా అనేక జిల్లాలలో దాదాపు మూడు వేల సర్టిఫికేట్లు ఆగిపోయినాయి. ఆ తరువాత వాటిని వెరిఫై చేయమని చెబితే, డిపార్టుమెంట్‌కి సాధ్యం కానప్పుడు, ఒక అఫిడవిట్ తీసుకుని, వారందరినీ ప్రమోషన్‌కి కన్‌ఫర్మ్ చేశారు. ఈ అఫిడవిట్ల మీద ఏమి చర్యలు తీసుకున్నారు, విజిలెన్స్, సిఐడి లు ఏమి చేస్తున్నాయి? అది పట్టుకోవడం పెద్ద కష్టమైనటువంటి పని కాదు. ఎవరైనా బిఇడి డిగ్రీ కావాలంటే ప్రాక్టికల్ రికార్డ్స్ ప్రొడ్యూస్ చెయ్యాలి. వీరు రశీదులు ప్రొడ్యూస్ చెయ్యగలరు కానీ, ప్రాక్టికల్ రికార్డ్సు ప్రొడ్యూస్ చెయ్యలేరు. డిపార్టుమెంట్ కూర్చుంటే రికార్డు వెరిఫై చెయ్యడం చాలా తేలిక. ముఖ్యంగా వినాయక మిషన్ వారు ఎక్కువ ధరకు సర్టిఫికేట్లు ఇస్తున్నారు. దానిమీద ఏమి చర్యలు తీసుకోబోతున్నారు? ఈ అఫిడవిట్లని ఎంతకాలంలోపల క్లియర్ చేస్తారు?

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాదు, ఆదిలాబాదు, కరీంనగర్) : అధ్యక్షా, రామిరెడ్డిగారు చెప్పింది తప్పు. మెదక్, నిజామాబాద్ జిల్లాలో రివర్షన్ ఇచ్చింది అదనంగా ప్రమోషన్ 70 శాతం, 30 శాతం పాటించకుండా 400 మందికి ప్రమోషన్ ఇస్తే అధికారులు తప్పు తెలుసుకుని రివర్షన్ చేశారు. వాస్తవం తెలుసుకోకుండా అలా మాట్లాడడం తప్పు. ఇక రెండవ విషయం నకిలీ సర్టిఫికేట్లు ఎవరి దగ్గర ఉన్నా ఎంక్వయిరీ చేసి ఏ విధమైన శిక్ష వేసినా మాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు : అధ్యక్షా, మీ ద్వారా ఉన్నత విద్యా శాఖా మంత్రిగారికి, సెకండరీ విద్యాశాఖమంత్రిగారికి నా విజ్ఞప్తి ఏమిటంటే, ఈ రెండు శాఖల ద్వారా ఒక సెల్ ఏర్పాటు చేసి, ఆ సెల్ ద్వారా ఈ సర్టిఫికేట్లను పరీక్ష చేసి, పరిశీలించే అవకాశం కల్పించాలి.

శ్రీ పి సుధాకర్ రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) : పాఠశాల విద్యలో ఒక సర్టిఫికేట్ చెల్లుబాటు అయితే ఉన్నత విద్యాశాఖలో ఆ సర్టిఫికేట్ చెల్లుబాటు కాకుంటే ఎట్లా? వినాయక మిషన్ ద్వారా ఇచ్చినటువంటి సర్టిఫికేట్లు చెల్లుబాటయి ప్రమోషన్ వర్తింపజేస్తారు. ఉన్నత విద్యాశాఖలో మాత్రం మీకు ప్రమోషన్ రాదు, మీకు అర్హత లేదు. ఈ వివక్షత ఎందుకున్నట్లు? విద్యాశాఖామంత్రిగారు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

ఉ. 10.30

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు) : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ రెండవ ప్రశ్నకు సంబంధించిన అంశం యు.జి.సి. పరిధిలోనిది అని అన్నారు. ఇంకొక విషయం వచ్చేసరికి, నకిలీ డిగ్రీ సర్టిఫికేట్ల విషయంలో పోస్టింగు ఇచ్చేటప్పుడు మేము వెరిఫై చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. పోస్టింగు ఇస్తున్నప్పుడే వెరిఫై చేస్తుంటే, ప్రమోషన్ ఇచ్చేటప్పుడు అవి దొంగ సర్టిఫికేట్లు ఎట్లా అయ్యాయి? ఇప్పుడు దీని వల్ల ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ఇప్పుడు గౌ.సభ్యులు చెప్పినట్లుగా ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో ఒక నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

MR CHAIRMAN: I have got the point. మీరు అన్నారు మీ పరిధిలోకి రాదని. They are asking for the list

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, లిస్టుకు సంబంధించి యు.జి.సి. పరిధిలోని అంశం కాబట్టి వారు తమ వెబ్ సైట్‌లో పెట్టారు. కాబట్టి, "if you give me some time, I can declare, which are the universities that have been declared by the University Grants Commission as 'universities, Otherwise, I would like to pass on that information to the Hon'ble Member. " అదే విధంగా ఈనాడు గౌ.సభ్యులు అడిగారు. రెండవ ప్రశ్నకు సంబంధించి, whether the Certificates from various Universities are being scrutinized…." ఎస్ ...అధ్యక్షా. సంబంధిత డిపార్టుమెంట్లు తమ శాఖల్లో ఉద్యోగావకాశాలు కల్పించేటప్పుడు, అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరిఫికేషన్ కొరకు వాటిని కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు స్క్రూటినీ కొరకు పంపించడం జరుగుతోంది. ఇప్పటి వరకు ఆ విధంగా దాదాపు ముప్పై డిపార్టుమెంట్లు వెరిఫికేషన్ కొరకు కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. వాటిని ప్రస్తుతం పరిశీలించడం జరుగుతోంది. ఇకపోతే టీచర్ల ప్రమోషన్స్‌కు సంబంధించి, ఇంగ్లీష్ సబ్జెక్టుకు సంబంధించి సర్టిఫికేట్ల విషయంలో ఇష్టారాజ్యంగా కొన్ని యూనివర్సిటీలు దొంగ సర్టిఫికేట్లను ఇస్తున్నాయని అన్నారు. దాని వల్ల స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌లో వచ్చిన కొన్ని ఇబ్బందుల్ని దృష్టిలో ఉంచుకుని ఒక టీమ్‌ను ఏర్పాటు చేసి, సంబంధిత యూనివర్సిటీలకు పంపించడం జరిగింది. సదరు యూనివర్సిటీలు అనుమతిస్తున్న కోర్సులకు అసలు యు.జి.సి. అనుమతి ఉందో లేదో చూడటం జరుగుతోంది. We are very very firm దొంగ సర్టిఫికేట్లనుపయోగించుకొని ఉద్యోగాలు లేదా ప్రమోషన్లు పొందుతున్నట్లయితే, చట్ట రీత్యా వారిపై క్రమశిక్షణా చర్యలు తప్పకుండా తీసుకోవడం జరుగుతుంది. తర్వాత గౌసభ్యులు మరో ప్రధానమైన అంశం లేవనెత్తారు. వినాయక మిషన్ దొంగ సర్టిఫికేట్లు జారీ చేస్తోందని అన్నారు. Already there are number of cases, which have been filed on recognition of University Certificates of some of the Deemed Universities, especially against Vinayaka Mission, Tamil Nadu, Institute of Advance Study & Education, Bangalore, Janardhan Rai Deemed University, Rajasthan which were offering the courses through distant mode in various parts of the country.

యు.జి.సి. యొక్క ముందస్తు అనుమతి లేకుండా వీరు సర్టిఫికేట్లును ఇచ్చారు కాబట్టి, దాని మీద హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. జూ.లెక్చరర్లు డిగ్రీ కాలేజ్ లెక్చరర్లుగా ప్రమోషన్ పొందే విషయంలో అక్రమాలు జరిగాయని అన్నారు. యుజిసి గుర్తింపు లేని కోర్సులను మేము ఎంటర్‌టేయిన్ చేయబోము. మీరు చాలా మంచి సూచన చేశారు. గౌ.ముఖ్యమంత్రిగారు కూడా ఈ మధ్య జరిపిన సమీక్షా సమావేశంలో కూడా చెప్పడం జరిగింది. మీరు చెప్పినట్లుగా యు.జి.సి. అప్రూవల్‌తో స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఒక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది. స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఆ శాఖ మంత్రిగారు సమాధానం చెపుతారు. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌లో కూడా దొంగ సర్టిఫికేట్ల వల్ల చాలా ఇబ్బందులు కల్గుతున్నాయి. దొంగ సర్టిఫికేట్ల ఏరివేతలో మీ అందరి సహాయం కోరుతున్నాను. టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసి, అత్యున్నత స్థాయిలో దొంగ సర్టిఫికేట్ల పరిశీలన చేసి, మంచి విలువలతో కూడిన విద్యను ఈ ప్రభుత్వం ఇస్తుంది.

(డా.కె.నాగేశ్వర్, శ్రీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి తదితరుల నుండి అంతరాయం)

MR CHAIRMAN: We have allotted two days time for discussions on Education Policy. Now, that's enough. There are other important questions.

**EBC FEE REIMBURSEMENT SCHEME**

LCQ.No. 14 (2609)

SRI GIDUGU RUDRARAJU, SRI KANDULA LAKSHMI DURGESH PRASAD;

Will the Minister for Higher Education be pleased to state:-

a) whether it is a fact that certain castes were not included in EBC fee reimbursement Scheme in Higher Education: and

b) if so, whether there is any proposal to include such castes in the said scheme?

MINISTER FOR HIGHER EDUCATION (SRI D. SRIDHAR BABU):

a) No, Sir.

b) Does not arise.

శ్రీ గిడుగు రుద్రరాజు (తూర్పుగోదావరి) : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా డా.వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం ఏ విధంగా అయితే ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనార్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు గాని, ఫీజు రీఇంబర్స్‌మెంట్ గాని ఇస్తున్నదో అదే విధంగా ఆర్థికంగా వెనుకబడిన కులాలకు కూడా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నందుకు సభా పూర్వకంగా వారిని, వారి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మీ ద్వారా గౌ. మంత్రిగారిని అడిగేదేమిటంటే, దీనికి సంబంధించి కొన్ని మార్గదర్శక సూత్రాలను ప్రభుత్వం తీసుకుని వచ్చిందా? అగ్రవర్ణాల్లో ముఖ్యంగా బ్రాహ్మణులు, వైశ్యులు, క్షత్రియులు, కమ్మ మొదలైన కులాల్లో కూడా ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలు ఉన్నాయి. వాళ్లల్లో కూడా చదువుకోవాలనే ఆసక్తి ఉన్నా, ఆర్థిక వెసులుబాటు లేకపోవడం వల్ల, చదువుకోలేని వారు చాలా మంది ఉన్నారు. కులం చదువుకు అనర్హత

కాకూడదనే సదుద్దేశ్యంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది. మీ ద్వారా గౌ.మంత్రిగారిని అడిగేది జి.ఓ. నంబరు 97 జారీ చేశామంటున్నారు. అయితే దాని మార్గదర్శక సూత్రాలేమిటి? ఈ కార్యక్రమాన్ని మానిటరింగ్ చేసేందుకు ఏదైనా ఒక కమిటీని వేస్తారా? ఎందుకంటే చాలా పెద్ద మొత్తంలో దాదాపు 2500 నుండి 3000 కోట్ల రూ.ల వరకు ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనార్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఇవ్వడం గాని, ఫీజు రీఇంబర్స్‌మెంట్ చేయడం గాని చేస్తోంది. ఇంత పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించేటప్పుడు, జిల్లా స్థాయిలో మానిటరింగ్ కమిటీలు ఏవైనా వేసి, వాటి ద్వారా కార్యక్రమాన్ని ప్రభుత్వం నియంత్రించే అవకాశం ఉందా అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, నేను గౌ.సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఒక ప్రధానమైన సామాజిక స్పృహతో ఈనాడు గౌ.ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. ఆర్థికంగా వెనుకబడిన తరగతుల జాబితాలో ఈనాడు కొన్ని కులాల్ని ఇన్‌క్లూడ్ చేయాలన్నారు. Saturation Point కింద ప్రతి ఒక్కరిని ఇన్‌క్లూడ్ చేయాలనే ఉద్దేశ్యంతోనే, ఇ.బి.సి. వారిని ఫీజు రీఇంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్పుల మంజూరులో ఇన్‌క్లూడ్ చేయడం జరుగుతోంది. దీనికి సంబంధించి విధి విధానాలేమిటి అని గౌ.సభ్యులడిగారు. వాటిని జి.ఓ. రూపంలో తీసుకుని వస్తున్నాము. రూ.250 కోట్లు కాదు, రూ.2500 కోట్లు కాదు, 3 వేల కోట్లు అయినా భరించడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రత్యేకించి ఈ బడ్జెట్‌లో రూ. 350 కోట్లు ఇ.బి.సి. వారికి కేటాయించడం జరిగింది. మానిటరింగ్ కమిటీ గురించి అడిగారు. తప్పకుండా రాష్ట్ర స్థాయిలో మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నాం. జిల్లా స్థాయిలో కూడా కమిటీలను ఏర్పాటు చేయబోతున్నాము.

ఉ.10 .40

హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి కూడా ఇబిసి స్కాలర్‌షిప్స్, ఫీజు రీఇంబర్స్‌మెంట్ కార్యక్రమంతో పాటు ఇప్పుడు ఉన్న డిగ్రీ, పిజి కాలేజెస్, జిల్లా యూనివర్సిటీలకు సంబంధించి కోర్సులు ఈ ప్రభుత్వం చేపడుతున్న నేపథ్యంలో మానెటరింగ్ కమిటీ వారు చేసిన ప్రతిపాదనలను తీసుకుని కానిస్టిట్యూట్ చేస్తున్నాము. విధివిధానాలు జివో రూపంలో ఇవ్వడం జరుగుతుంది. ఎలిజిబిలిటీ క్రిటీరియాకు సంబంధించి రు. 1 లక్ష లోపల ఆదాయం ఉన్న ప్రతి విద్యార్థి, విద్యార్థినులకు వెసులుబాటు కల్పించడం జరిగింది. ఇదే కాకుండా ఎవరన్నా విద్యార్థి, లేక విద్యార్థిని ఫీజు రీ ఇంబర్స్‌మెంట్‌కు కు అర్హులు అనుకుంటే సెంట్రలైజ్డు ఆన్‌లైన్ లో అప్లికేషన్ పంపవచ్చు. దీనిని జాయింట్ కలక్టరు స్క్రూటినీ చేయడం జరుగుతుంది. He is the competent authority to sanction the reimbursement of amounts, tuition fee etc. రాయల్‌గా ఈ విధానం పెట్టడం జరిగింది. Administrative Officer in the Office of the E.B.C., at present shall be the Coordinator to draw and disburse the tuition fee. The Principal of the College who is receiving the Tuition Fees shall submit the utilization Certificate to the U.G.C. Coordinator. యుటిలైజేషన్ సర్టిఫికెట్ కూడా కాలేజ్ ప్రిన్సిపల్ సబ్‌మిట్ చేసిన తరువాత దానికి మళ్లీ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌లో కూర్చున్నవారికి అవకాశం ఉంటుంది. రెండు మూడు జిల్లాలకు సంబంధించి రీజనల్ జాయింట్ డైరెక్టర్, హయ్యర్ ఎడ్యుకేషన్ వారిని సూపర్‌వైజింగ్ అథారిటిగా అదనంగా నియమించడం జరిగింది. ప్రధానలక్ష్యం ఆర్థిక ఇబ్బందుల వలన ఏ విద్యార్థి, లేక విద్యార్థిని చదువుకోకుండా ఉండకూడదు, ఉన్న తవిద్యకు చెందిన రేషియోను పెంచాలనే సదుద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు వచ్చిన సలహాలు, సూచనలు సాచ్యురేట్ చేయడం జరిగింది. ఇంకా ఎవరన్నా సలహాలు ఇవ్వాలని అనుకుంటే definitely, we welcome the move by the Hon'ble Member.

## సచివాలయంలోని 'డి' బ్లాకులో అగ్ని ప్రమాదం

ప్రశ్న నెం. 15 (2449)

సర్వశ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి, ముండ్ల వెంకట శివారెడ్డి, దాడి వీరభద్ర రావు;

గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) సచివాలయంలోని డి బ్లాకులో అగ్నిప్రమాదం జరిగిన విషయం వాస్తవమేనా;
ఆ) సదరు సంఘటనపై ఏదేని విచారణకు ఆదేశించడమయిందా;
ఇ) అయితే, విచారణ వివరాలు, అందుకు బాధ్యులైన వ్యక్తులపైన తీసుకున్న చర్యలు ఏమిటి;
ఈ) భవిష్యత్తులో అటువంటి ప్రమాదాలు నివారించడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

హోం శాఖమంత్రి (శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి) :

అ) అవునండీ. ఆంధ్రప్రదేశ్ సచివాలయంలోని డి బ్లాక్‌లో 7.5.2009 తేదీన మధ్యాహ్నం 2.30 గంటలకు పెద్ద అగ్నిప్రమాదం సంభవించింది.
ఆ) అవునండీ. సచివాలయం డి బ్లాకులో అగ్నిప్రమాదానికి దారితీసిన కారణాలపై విచారణ జరపడానికి, భవిష్యత్తులో అట్టి సంఘటనలను నివారించడం కోసం చర్యలను సూచించడానికి ప్రభుత్వం 7.5.2009 తేదీగల ప్రధాన పరిపాలన (ప్రత్యేక .ఎ) శాఖ ఆర్‌టి నెం . 2233 జివో ద్వారా విచారణ సంఘాన్ని ఏర్పాటుచేసింది.
ఇ) విచారణ సంఘం తన నివేదికను 15.5.2009 తేదీన ప్రభుత్వానికి సమర్పించింది. ఈ అగ్నిప్రమాదం యాదృచ్ఛికంగా జరిగిందని, దీనికి ఎవరూ బాధ్యులు కారని కమిటీ నివేదించింది.
ఈ) సచివాలయంలో అట్టి ప్రమాదాలను నివారించేందుకు కమిటీ చేసిన సూచనలు వివిధ ప్రభుత్వ శాఖల పరిశీలనలో వున్నాయి.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం బాగానే ఇచ్చారుగానీ మూడవదానికి ఇచ్చిన సమాధానంలో యాధృచ్చికంగా అని అన్నారు. అగ్నిహోత్రుని అరెస్ట్ చేసే ఆలోచన ఉందా అని నా అనుమానం. యాధృచ్చికంగా అంటే అర్థం ఏమిటి? యాక్సిడెంటల్‌గా జరిగింది, ఎవరూ బాధ్యులు కారు అంటే ఎట్లా? విద్యుత్ షర్ట్ సర్క్యూట్ వలన జరిగిందంటే దానికి అర్థం ఉంది. కాని ఆ పదం ఎక్కడా రాలేదు. ఏ కారణం లేకుండా ఇది పేపర్లో చాలా బ్రాడ్‌గా రావడం జరిగిందా? ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే పద్ధతిలో జరిగింది కాబట్టే ఈ ప్రశ్న వేయడానికి కారణం అయింది. రహస్య ఫైల్స్ కాల్చివేశారు అని రకరకాలుగా వచ్చిన నేపథ్యంలో దీనికి ఎవరు బాధ్యులు అనేది తెలుసుకోవాలి. ఒక ఇన్సిడెంట్ జరిగితే ఎవరూ బాధ్యులు కారు, యాధృచ్చికంగా జరిగిందని చెప్పడం సరైనది కాదని నా అభిప్రాయం. దీనికి వివరణఇవ్వాలి.

మిస్టర్ ఛైర్మన్ : మీరు హౌస్‌కు బయలుదేరి రావడానికి ఒక గంట తీసుకున్నారనుకోండి . You could not explain the delay of one hour.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి ః అధ్యక్షా, అది విద్యుత్ సర్క్యూట్ వలన జరిగిందా లేక ఎవరన్నా సిగిరెట్ తాగివేశారా? యాక్సిడెంట్‌గా జరిగిన దానిపైన చెప్పలేదు. మీరు ఇచ్చిన సమాధానం డి. లో ఈ ప్రమాదంనివారించడానికి సూచనలు వివిధ ప్రభుత్వ శాఖలలో ఉన్నాయి అన్నారు. 8 రోజుల లోపల రిపోర్టు ఇచ్చిన పరిస్థితిలో ఇంకా వివిధ ప్రభుత్వ శాఖలలో ఉందని చెబుతున్నారు. వీటిని నివారించడానికి ఎప్పటిలోపల చర్యలు చేపడుతున్నారు? మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు) ః అధ్యక్షా, గతం నుండి 2006 లో రెండుసార్లు, 2007 లో రెండుసార్లు, 2008 లో ఐదుసార్లు, 2009 లో రెండుసార్లు అగ్నిప్రమాదాలు జరిగాయి. ప్రివెన్షన్ ఈజ్ బెట్టర్‌ద్యాన్ క్యూర్ అన్నారు. దీనికి సేఫ్టీ మెజర్స్ ఏమి తీసుకున్నారు. రూ.1 కోటి పెట్టి ఫైర్ అలారం తెచ్చారు అది పనిచేయలేదు. రూ. 50 లక్షలు పెట్టి ఫైర్ ఎక్స్‌టింగిషన్స్ తెచ్చారు అవి పనిచేయలేదు. ఫైర్ ఇంజన్లలో నీళ్లు లేవు. ఇలాంటి సమస్యలు ఎందుకు వచ్చాయి? దీనికి డిపార్ట్‌మెంట్ ఎంక్వయిరీ చేస్తున్నారా లేదా? వాళ్ల మీద యాక్షన్ తీసుకున్నారా లేదా? దీనిపై ప్రజలలో అనుమానాలు వస్తున్నాయి. డి బ్లాకు చాలా ముఖ్యమైనది, ఫైల్స్ మిస్ అవుతున్నాయని, రాష్ట్రంలో సత్యం, సూర్యనారాయణ వంటి కేసులకు సంబంధించి ఎన్నో పరిణామాలు జరుగుతున్నాయి. దానిపై వివరణ ఇచ్చి, యాక్సిడెంట ల్‌గా జరిగితే ఏ రూపంలో జ రిగింది, బాధ్యులెవరు అనేదానిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి ః అధ్యక్షా, ఆ రోజు జరిగిన ఫైర్ యాక్సిడెంట్‌కు కారణాలు తెలుసుకోడానికి కమిటీ వేశారు. అందులో ప్రిన్సిపల్ సెక్రటరి టు గవర్నమెంట్, డైరెక్టర్ జనరల్ ఫైర్ సర్వీసెస్, చీఫ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి ఉన్నారు. ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టుతో పాటు సజెషన్స్ కూడా కేవలం ఫైర్ డిపార్ట్‌మెంట్ కాకుండా మిగతా శాఖలను కోఆర్డినేట్ చేసుకుని చేయాలని అన్నారు. గత రెండు మూడు సంవత్సరాల నుండి అప్పుడప్పుడు చిన్న చిన్న ఫైర్ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. 2000 సంవత్సరం నుండి జరుగుతున్న దానిని బేస్ చేసుకుని ఇకముందు ఇటువంటివి జరగకుండా ఉండాలని కొన్ని సలహాలు, సూచనలు తీసుకునేందుకు ఆఫీసర్స్‌తో కమిటీ వేశారు. ఫైల్స్ కాలిపోయినాయి, ఇంకేదో మిస్సయిందని గౌరవసభ్యులు చెబుతున్నారు, వాస్తవాలు ప్రజల ముందుకు తీసుకుని పోవాలనే ఉద్దేశ్యంతో సి ఐ డి ఎంక్వయిరీకి కూడా ఆదేశించాము. వారు ఇచ్చిన రిపోర్టు మేరకు ఎటువంటి నష్టం జరగలేదు గాని సివిల్ వర్క్స్‌కు కొంత నష్టం జరిగింది. అక్కడ వున్న కంప్యూటర్స్‌కు, మానీటర్స్‌కు కొంత నష్టం జరిగిందని రిపోర్టులో ఇవ్వడం జరిగింది. ఫైల్స్‌కు ఎలాంటి నష్టం జరగలేదని వారు ఇచ్చిన రిపోర్టులో ఉంది. మొత్తం ఆ రిపోర్టు చదవమంటే చదివేందుకు సిద్ధంగా ఉన్నాను .

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి ః రిపోర్టు కాపీ ఇవ్వండి.

మిస్టర్ చైర్మన్ ః నివారణ చర్యలు చెప్పండి.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి ః ఫైర్‌స్టేషన్ ఏర్పాటుచేయాలని అన్నారు. అక్కడ వున్న ఎలక్ట్రికల్ ఇన్‌స్టలేషన్ ఫిటింగ్స్‌కు సంబంధించి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైర్ ఇంజనీర్స్, న్యూ ఢిల్లీ సంస్థ ద్వారా ఎంక్వయిరీ చేయించి మాస్టర్‌ప్లాన్ తయారుచేయాలని చెప్పారు. ఫైర్ సేఫ్టీ పరికరాలు పనిచేసేవిధంగా ఒక సంస్థకు అప్పగించాలని రెకమండ్ చేశారు. ఫైర్ డిపార్ట్‌మెంట్ గుర్తించిన లోపాలు కో ఆర్డినేషన్‌తో చేయవలసినవి ఉన్నాయి. వాటిని రెకమండ్ చేయడం జరిగింది. ఇందులో కొన్ని బ్లాకులలో వుడెన్ పార్టీషన్లు కొందరు ఇష్టానుసారంగా

ఏర్పాటుచేసుకున్నారు. ఆ విధంగా కాకుండా వుడెన్ పార్టీషన్స్, ఎలక్ట్రికల్ ఇన్‌స్టలేషన్స్ అవసరం ఉంటే జిఏడి పర్మిషన్ తీసుకుని చేయాలని చెప్పడం జరిగింది.

ఉ.10.50

సచివాలయానికి వెళ్లే బ్లాక్స్ ఏవైతే వున్నాయో, ఆ రోడ్ల మీద పార్కింగ్ లేకుండా వుండేటట్లుగా చూడమని వారు ఒక సజెషన్ ఇచ్చారు. అదే కాకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి డ్రిల్ ఏర్పాటు చేయమని, జిహెచ్ఎంసి వారి నుంచి ఎన్ఓసి తీసుకోవాలని చెప్పడం జరిగింది. ముఖ్యంగా ఆ రోజు జరిగిన సంఘటన ను దృష్టిలో వుంచుకుని, ఆ ఇబ్బందులను దృష్టిలో వుంచుకుని ఒక పర్మనెంట్ ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని చెప్పడం జరిగింది, ఆ మేరకు ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన కూడా రావడం జరిగింది.

అందుకు గాను రూ.50 లక్షలను ఇవ్వడం కూడా జరిగింది, వర్క్ కూడ మొదలు పెట్టాము. ఫ్యూచర్‌లో ఇటువంటివి జరగకుండా వుండడానికి కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

## మహారాష్ట్ర ప్రభుత్వం లెండి ప్రాజెక్టును నిర్మించుట

ప్రశ్న నెం. 16 (2692)

శ్రీ డి. రాజేశ్వర రావు

గౌరవనీయులైన భారీ సాగునీటి శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) నిజామాబాదు జిల్లా మద్నూరు మండలం, బీచ్‌కుండ మండలాల ద్వారా మహారాష్ట్రలో లెండి ప్రాజక్టు నుండి కాలువ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం సహాయం అందిస్తున్న విషయం వాస్తమేనా;

(ఆ) అయితే, రాష్ట్ర ప్రభుత్వ సహాయం ఎంత;

(ఇ) కాలువ నిర్మాణపు పనిలో జాప్యం జరిగిన విషయం వాస్తవమేనా;

(ఈ) అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

భారీ సాగునీటి శాఖా మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య):

(అ) అవునండి. లెండీ ప్రాజక్టు ఒప్పందం ప్రకారం లెండి ప్రాజక్టు నుండి కాలువ నిర్మాణం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహాయాన్ని అందిస్తున్నది.

(ఆ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 18.98 కి.మీ పొడవు గల ఉమ్మడి కాలువ నిమిత్తం సహాయాన్ని అందిస్తున్నది. ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉమ్మడి కాలువ పనులను నిర్వహించడం కోసం చెల్లించవలసిన రూ20.63 కోట్లకు గాను రూ.4.00 కోట్లను చెల్లించింది.

(ఇ) అవునండి

(ఈ) భూ సేకరణ సమస్య వల్ల ఆంధ్రప్రదేశ్ కాలువ పనుల నిర్వహణలో జాప్యం జరిగింది. ఇటీవల 203 ఎకరాల విస్తీర్ణం గల భూమిని ఏజన్సీకి అప్పగించడమయింది. ఇతర భూసేకరణ సమస్యలను పరిష్కరించడమయింది. సదరు పని అమలు జరుగుతున్నది.

శ్రీ డి. రాజేశ్వర రావు (నామినేటెడ్) : అధ్యక్షా, జుక్కల్ చాలా వెనుకబడిన ప్రాంతం, అక్కడ నీటి ఎద్దడి చాలా వుంటుంది. దానిని నివారించడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు చర్యలు తీసుకుని, లెండీ ప్రాజక్టును త్వరితగతిన పూర్తి చేయించాలని స్టేట్ గవర్నమెంట్ తరపున కంట్రిబ్యూషన్‌ను కట్టడం జరిగింది. 2011లో నీరు వెళ్లే విధంగా లెండీ ప్రాజక్టును కట్టడానికి ఒప్పందం చేసుకోవడం జరిగింది. దాని ప్రకారంగా 2 సంవత్సరాలలో నీరు వెళ్ల వలసి వుంది. అయితే పనులు మొదలు పెట్టి 2 సంవత్సరాలైంది, ఈ రెండు సంవత్సరాలలో కేవలం 11 శాతం మాత్రమే పనులు జరిగాయి, ఇంకా 2 సంవత్సరాల సమయం మిగిలి వుంది. ఈ 2 సంవత్సరాల సమయంలో మిగిలిన పనులు పూర్తయ్యే పరిస్థితి లేదు.

మీ ద్వారా నేను మంత్రి గారిని కోరేదేమంటే కాంట్రాక్టరు కేవలం 11 శాతం పనులను పూర్తి చేసారు. కాంట్రాక్టును సబ్‌లీజుకు ఇచ్చి చేయడం జరుగుతోంది. అక్కడ బ్లాక్ సాయిల్ వుంది కాబట్టి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని కాల్వలను నాణ్యతతో నిర్మించి ప్రాజక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలను తీసుకోవలసిందిగా కోరతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, లెండీ ప్రాజక్టు నిర్మాణానికి మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య 2003లో ఒప్పందం జరిగింది. కాని 2007 వరకూ మహారాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజక్టును ప్రారంభించే దిశలో లేకుంటే 2007లో ఈ ప్రభుత్వం వత్తిడి తెచ్చి ఈ ప్రాజక్టును పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో మార్చి 2008లో తన వాటాగా దాదాపుగా రూ.78 కోట్లను వారికి అందజేయడం జరిగింది. అదే విధంగా ఉమ్మడి కాల్వ నిర్మాణం కోసం రూ.4 కోట్లను, మహారాష్ట్ర భూభాగంలో వుండి ప్రత్యేకంగా మన రాష్ట్రానికి వచ్చే కాల్వ గురించి మరొక రూ.10 కోట్లను కూడా పేమెంట్ చేయడం జరిగింది. సబ్జక్ట్ టు కరెక్షన్, మొత్తం రూ.98 కోట్లను పేమెంట్ చేయడం జరిగింది.

మన రాష్ట్రంలోని కాలువ నిర్మాణం పనులను మహాలక్ష్మీ అనే సంస్థకు అప్పగించడం జరిగింది. 2008 నుంచి 18 మాసాలలో పూర్తి చేసే అవకాశం వున్నప్పటికీ కూడా మహారాష్ట్రలో హెడ్ వర్క్స్ 2011 జూన్ నాటికి పూర్తవుతున్న నేపధ్యం ఒకటి, భూసేకరణ కూడా త్వరితగతిన చేయలేకపోవడం ఒకటి, 2011 జూన్ మాసం వరకూ ప్రాజక్టు పూర్తవుతున్న దృష్ట్యా, 2010 నవంబరు నాటికి పూర్తి చేసే విధంగా కొత్త మైల్‌స్టోన్స్‌ను చేసి కాల్వ నిర్మాణం పనులను డిస్ట్రిబ్యూటరీలను అన్నీ చేపట్టడం జరుగుతోంది. ఆ మేరకు మనం ఒప్పందం కూడా చేసుకోవడం జరిగింది. ఇందులో ఆందోళన పడవలసిన అవసరం లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## సి.బి.ఎస్.ఇ. సిలబస్ ను ప్రవేశపెట్టుట

ప్రశ్న నెం. 17 (2500)

శ్రీ నారదాసు లక్ష్మణ రావు

గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాష్ట్రంలో సిబిఎస్ఇ సిలబస్‌ను ప్రవేశపెట్టడానికి కేంద్ర బోర్డు నుంచి అనుమతిని పొందటమయిందా;

(ఆ) ఉపాధ్యాయులకు 13 రోజుల శిక్షణను ఇచ్చిన విషయం వాస్తవమేనా, అయితే వారికి మిగతా నాలుగు నెలల శిక్షణను ఎప్పటిలోగా ఇవ్వడమవుతుంది;

(ఇ) జిల్లా కామన్ ఎంట్రెన్స్ బోర్డులు సిబిఎస్ఇ సిలబస్ కోసం ప్రశ్నాపత్రాలను రూపొందించే స్థితిలో లేవన్న విషయం వాస్తవమేనా;

(ఉ) అయితే ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

పాఠశాల విద్యాశాఖామంత్రి (శ్రీ డి. మాణిక్య వర ప్రసాదరావు)

(అ) సిబిఎస్ఇ నుండి సెకండరీ పాఠశాల స్థాయి నుండే అనుమతి అవసరం.

(ఆ) అవునండి. అన్ని జిల్లాలలో తాలుకా స్థాయిలో గత సంవత్సరం బోధనా నైపుణ్యంలో స్కూల్ అసిస్టెంట్లు (మాథ్స్, సైన్సెస్, సాంఘిక శాస్త్రం, ఆంగ్లం) అందరికీ 13 రోజుల శిక్షణను ఇవ్వడమయింది. మొత్తం 1,04,664 మంది ఉపాధ్యాయులు శిక్షణను పొందారు. ఈ సంవత్సరం అంటే 2009-10లో సంబంధిత సబ్జక్టులలో తదుపరి శిక్షణను ఇవ్వాలని ప్రతిపాదించింది.

(ఇ) లేదండి. ప్రతి జిల్లా నుండి ఇద్దరు ప్రధాన ఉపాధ్యాయులతోపాటు డిసిఇబి సెక్రటరీలందరికీ మాథ్స్, సైన్సెస్, సాంఘిక శాస్త్రం, ఆంగ్లం సబ్జక్టులలో ప్రశ్నా పత్రాలను రూపొందించడంలో ఎన్‌సిఇఆర్‌టి 3 రోజుల ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. 6, 7 తరగతులకు డిసిఇబి ( సిబిఎస్ఇ ) ప్రశ్నాపత్రాలను కామన్ ఎంట్రెన్స్‌ను బోర్డు రూపొందించి, ముద్రించి అన్ని పరీక్షా కేంద్రాలకు సరఫరా చేస్తుంది.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, మనం ప్రతిష్టాత్మకంగా సిబిఎస్ఇ సిలబస్‌ను ప్రవేశపెట్టాము. స్కూళ్లలో టీచర్లకు ట్రైనింగు ఇచ్చిన సందర్భంలో పోయినసారి 13 రోజులు మాత్రమే ట్రైనింగ్ ఇచ్చిన తరువాత అర్ధాంతరంగా అది ఆగిపోయింది. కాని మనం నాలుగు నెలలు ట్రైనింగ్‌ను ఫార్ములేట్ చేసాము. ముఖ్యంగా 5వ క్లాస్ వరకు తెలుగు మీడియంలో వుండి, 6వ తరగతి నుండి ఇంగ్లీషు మీడియంలోకి వచ్చిన తరువాత వచ్చే ట్రాన్సిషన్ సందర్భంగా ఒక మాడ్యూల్ కావాలని అనుకోవడం జరిగింది.

టీచర్లకు ఇంగ్లీషు మీడియంలోనూ, ఇంగ్లీషు లాంగ్వేజ్‌లోను నాలెడ్జ్ కావాలని, ఆన్‌లైన్ పద్ధతిలో ఒక కోర్సు పెట్టాలని ఒక ప్రతిపాదన వచ్చింది. ఒక సిస్టమేటిక్‌గా వీరిని అప్‌లిఫ్ట్ చేయడానికి ' సీఫిల్ ' ను సంప్రతించాము. వారు కొంత ప్రయత్నం చేసి వున్నారు కాబట్టి ' సీఫిల్ ' సహకారంతో టీచర్లందరికీ ట్రైనింగ్ ఇవ్వడం సాధ్యం కావడం లేదు కాబట్టి ఆన్‌లైన్ పద్ధతిలో ట్రైనింగ్ సిస్టమ్ పెడితే, స్కూల్స్‌లో కంప్యూటర్లు వున్నాయి కాబట్టి, పిల్లలు కూడా ఆ కంప్యూటర్లను వాడుకునే అవకాశం వుంది కాబట్టి అటువంటి ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏమైనా మీకు వుందా అనేది తెలియజేయాలని కోరుతున్నాను.

ఇంగ్లీషు మీడియం వరకూ సిబిఎస్ఇ సిలబస్ వుంది, తెలుగు మీడియం వరకూ స్టేట్ సిలబస్ వుంది. అందువల్ల రెండు సిలబస్‌లు, ఒక స్కూల్ అనే సమస్య వస్తుంది కాబట్టి సిబిఎస్ఇ పుస్తకాలను తెలుగులోకి అనువదించి ఒకటే సిలబస్‌ను వుంచే విధంగా ఏమైనా ప్రతిపాదన మీ దగ్గర వుందా అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు గ్రామీణ ప్రాంతాలలో వుండే విద్యార్థుల కోసం, ఇంగ్లీషులో వారికి అవగాహనను పెంపొందించడం కోసం 6500 సెంట్రల్ స్కూల్స్ – సక్సెస్ స్కూల్స్‌ను ప్రారంభించడం చాలా సంతోషం . అందుకు వారికి హృదయ పూర్వకంగా ధ న్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇంగ్లీషు మీడియంలో ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులకు కూడా మొన్న డిఎస్‌సిలో అవకాశం కల్పించలేదు. ఎందుకంటే, సెకండ్ లాంగ్వేజ్ తెలుగు లేదనే కారణంతో అవకాశం కల్పించలేదు. కాబట్టి ఇంగ్లీషు మీడియంలో ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా డిఎస్‌సి ఏర్పాటు చేసి వారిని ఎంపిక చేస్తారా?

తరువాత సక్సెస్ స్కూల్స్ రాష్ట్రంలోని మునిసిపల్ ఏరియాలలో, కార్పొరేషన్లలో గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగింది. మొన్న పదోన్నతులు మంజూరు చేసేటపుడు జిల్లా పరిషత్ పరిధిలో వున్న సక్సెస్ స్కూల్స్‌కు మాత్రమే పోస్టులు శాంక్షన్ అయ్యాయి. మునిసిపాలిటీలలో, కార్పొరేషన్లలో వుండే సక్సెస్ స్కూల్స్‌లో పేద విద్యార్థులు చదువుతుంటారు కాని అక్కడ పోస్టులు మంజూరు కాలేదు కాబట్టి అటువంటి స్కూల్స్‌లో కూడ పోస్టులు మంజూరు చేయవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య (నల్గొండ, వరంగల్, ఖమ్మం) : సర్, పటిష్టవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం ఏమైనా ఒక సలహా మండలి ఏర్పాటు చేయదలచుకున్నదా? కేవలం టీచర్స్ యొక్క ట్రైనింగ్ మాత్రమే కాకుండా, పుస్తకాల ప్రచురణ వంటి అనేక సమస్యలు వున్నాయి. వాటిని గురించి కూడా చర్చించవలసి వుంది కాబట్టి దాని మీద ఒక సలహా మండలి ఏర్పాటు చేసే అవకాశం వుందా?

శ్రీ దాచూరి రామిరెడ్డి : మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో గత సంవత్సరం శిక్షణ ఇచ్చిన విషయం గురించి చెప్పారు, అది కరెక్ట్. కాని వీరికందరికీ ప్రమోషన్ రాకముందు శిక్షణను ఇచ్చారు. అంతకు ముందు వున్న కొంత మందికి ఇచ్చారు. 90 శాతం మందికి ఆ శిక్షణ ఉపయోగపడలేదు. ఈ సంవత్సరానికి అందరికీ ఆ శిక్షణను కనీసం నెల రోజులపాటు కంటిన్యుయస్‌గా ఇచ్చే విధంగా ఆలోచన చేస్తారా ?

ఉ. 11.00

శ్రీ బి. మోహన్‌రెడ్డిః అధ్యక్షా, ఈ సక్సెస్ పాఠశాలల్లో ముఖ్యమంత్రిగారు బీద ప్రజలకు ఇంగ్లీష్ మీడియంలో చదువు చెప్పించాలని అనుకున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు బాగా చదువు రావాలని శ్రద్ధతో ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడితే బాగా ఉంటుందని, తక్కువ ఖర్చుతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తారని, ముఖ్యోద్దేశంతో ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టారు. 13 రోజుల శిక్షణ వీరికి సరిపోదు. శిక్షణ ఇచ్చే ముందు డబ్బులు ఇవ్వాలి. డబ్బులు ఇవ్వకుండా తిప్పి తిప్పి మా ప్రాణాలు తీస్తున్నారని వారంటున్నారు. టి.ఏ, డి.ఏ., ఇవ్వరు. పరీక్షా ప్రశ్నా పత్రాలు తయారుచేయడమనేది కామన్ ఎగ్జామినేషన్ బోర్డ్‌కి ఇస్తున్నారని మంత్రిగారు సమాధానంలో చెప్పారు. కామన్ ఎగ్జామినేషన్ బోర్డ్ పరిస్థితి జిల్లాలో ఏమిటి? బోర్డ్ పనికి రాకుండా పోయింది. దానికి అంత సామర్థ్యం లేదు. అక్కడ జరిగే పరీక్షలు నిర్వహించడానికి సామర్థ్యం చాలా తక్కువ. ఔట్‌డేటెడ్ అయింది, దానిని రద్దు చేయాలని వ్రాతపూర్వకంగా అనేక సందర్భాలో విజ్ఞప్తి చేసాము. మూడు రోజుల ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ద్వారా సిబిఎస్ఇ సిలబస్ ప్రశ్నాపత్రాలు తయారుచేసి ఇవ్వడం వల్ల విద్యార్థులకు న్యాయం జరగదు. జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డ్ రద్దు చేయమని మా ఉద్దేశ్యం. కొత్త ఎగ్జామినేషన్ సిస్టం ప్రవేశపెట్టాలని మంత్రిగారికి తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డిః సక్సెస్ ప్రోగ్రామ్ మున్సిపల్ స్కూల్స్‌లో చాలా సమస్యగా తయారయింది. ముఖ్యంగా మా జిల్లా మేజర్ కార్పొరేషన్. ఆరు సక్సెస్ స్కూల్స్ పెట్టారు. సంతోషం. కానీ 800 మందికన్నా విద్యార్థులు ఎక్కువగా ఉంటారు. స్టాఫ్ చాలా తక్కువ. మున్సిపల్ హైస్కూల్‌లో సాక్షాత్తు మన ఎస్ఎస్‌సి మినిస్టర్‌గారు, సెంట్రల్ మినిస్టర్‌గారు మా ఎం.పి., రాజంపేట చదివిన స్కూల్‌లో 950 మంది విద్యార్థులు ఉంటే ఒకే ఒక్క గణాంగ అసిస్టెంట్ ఉన్నారు. సాయిపేట స్కూల్‌లో ముగ్గురే టీచర్స్ ఉన్నారు. గాంధీనగర్‌లో తెలుగు పండిట్ ఒకరు, ఇంగ్లీష్ పండిట్, ఒక్కరు కూడా లేరు. ఇటువంటి పరిస్థితిలో సక్సెస్ స్కూల్స్ మా జిల్లాలో ఎంతవరకూ విజయవంతంగా జరుగుతుందనేది అనుమానంగా ఉంది. పంచాయితీరాజ్‌లో స్టాఫ్ ఇచ్చారు. మున్సిపల్ స్కూల్స్‌లో స్టాఫ్ రావడం లేదు. ఇప్పటికి సిలబస్ బుక్స్ అందలేదు. ముఖ్యమంత్రి జిల్లాలో ఇలా పరిస్థితి ఉంటే ఎలా చెప్పండి?

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : విద్యార్థులకు 5వ తరగతి వరకూ మాతృభాషలో చదివి ఆరవ తరగతి సిబిఎస్‌సికి వస్తున్న నేపథ్యం ఉంది. ఈ మధ్య సుప్రీంకోర్ట్ జడ్జ్‌మెంట్ వచ్చింది. కర్ణాటక ప్రభుత్వం మాతృభాషలో 4వ తరగతి వరకూ పెట్టింది. మనకు 5వ తరగతి వరకూ ఉంది. మన దగ్గర 1వ తరగతి నుండి ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉన్నదా?

శ్రీ పి. సుధాకర్ రెడ్డి : 6వ తరగతి నుండి సి.బి.ఎస్.ఇ., సిలబస్ సక్సెస్ పాఠశాలల్లో ప్రవేశపెట్టారు. 6వ తరగతిలో చేరిన పిల్లలు 7వ తరగతిలో అంతే ఉన్నారా తక్కువ అయ్యారా? సి.బి.ఎస్.ఇ., సిలబస్‌లో ఇంగ్లీష్ మీడియంలో ఉండే పాఠ్య పుస్తకాలు మంచి బొమ్మలతో, మంచి ముద్రణతో, మంచి పేర్లతో, అనువాదంతో వస్తే, తెలుగులో చూసినట్లయితే పాఠ్య పుస్తకాలలో ఆ బొమ్మలు, సరిగ్గా లేవు, మన్నికయిన పేపర్ లేదు, ప్రింటింగ్ స్పష్టంగా లేదు. వీటి మీద ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా?

శ్రీ డి. మాణిక్యవరప్రసాదరావు : సిబిఎస్ఇ.,పుస్తకాలను తెలుగులో అనువదించి ముద్రిస్తున్నాము. ఉపాధ్యాయలకు ట్రైనింగ్ టైమ్ టు టైమ్ ఇస్తున్నాము. ఈ సంవత్సరం ట్రైనింగ్ ఇచ్చే షెడ్యూల్ అనౌన్స్ చేస్తున్నాము. పోయినసారి అనుభవాలు తీసుకొని స్టాండర్డ్ ట్రైనింగ్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము. సిబిఎస్ఇ., సిలబస్‌ని క్రితం

సంవత్సరం సక్సెస్ పాఠశాలల్లో ఇంప్లిమెంట్ చేయడం జరిగింది. దాని వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. ఇంగ్లీష్ మీడియం రావడం చాలా అత్యవసరమని మన ముఖ్యమంత్రిగారు గుర్తించారు. సుప్రీం కోర్ట్ జడ్జ్‌మెంట్‌లోచాలా తీవ్రంగా ఇంగ్లీష్ మీడియం లేకుంటే, మన దేశానికి సంబంధించిన పేద ప్రజల చౌకబారు ఉద్యోగాలకు వెళ్లవలసి వస్తుందని కర్ణాటక కేసు విషయంలో ముఖ్యమంత్రిగారి ఆలోచనని సమర్ధిస్తూ చెప్పడం జరిగింది. ఈ రోజు డెక్కన్ క్రానికల్‌లో ఒక మంచి ఆర్టికల్ కంచె ఐలయ్యగారు వ్రాశారు. ఇంగ్లీష్ మీడియం గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ప్రవేశపెట్టాలని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న ఆలోచన చాలా బాగా ఉందని వ్రాశారు. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి. సభ్యులు చేసిన సూచనలతో రానున్న కాలంలో మెరుగైన నాణ్యమైన విద్యను అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ప్రభుత్వం తప్పకుండా పని చేస్తుందని, సభ్యులు ఇచ్చిన సూచనలను తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

## తక్కువ బడ్జెటు చలన చిత్రాల విడుదల

ప్రశ్న నెం: 18 (2540)

సర్వశ్రీ కందుల లక్ష్మీదుర్గేష్ ప్రసాద్, గిడుగు రుద్రరాజు;

గౌ. సమాచార, ప్రజా సంబంధాలు, సినిమెటోగ్రఫీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) థియేటర్లు లభ్యంగా లేనందువల్ల తక్కువ బడ్జెటు గల చలన చిత్రాల విడుదలలో సమస్యలెదురవుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) ఎక్కువ ఖర్చుతో చలన చిత్రాలను తీసే కొంతమంది నిర్మాతలు తక్కువ బడ్జెట్ గల చలన చిత్రాల విడుదలలో సమస్యలను సృష్టిస్తున్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, తక్కువ బడ్జెటు గల చలన చిత్ర నిర్మాతల ప్రయోజనాలను పరిరక్షించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

సమాచార, ప్రజా సంబంధాలు, సినిమాటోగ్రఫి శాఖామాత్యులు (డా. జె. గీతారెడ్డి):

అ) లేదండి

ఆ) లేదండి

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కందుల లక్ష్మీదుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లి) : చిన్న సినిమా చచ్చిపోతుందని చాలా మంది నిర్మాతలు బాధ పడుతున్న సందర్భంలో గతంలో సినిమా రంగం నుండి వచ్చిన వారు ఎవరూ సాహసించి చేయని ఒక ప్రత్యేకమైన నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు స్లాబ్ సిస్టంని రద్దు చేయడం ద్వారా చేసి ఈ రాష్ట్రంలో చిన్న నిర్మాతలు, చిన్న సినిమాలలో పని చేసే సాంకేతిక కళాకారులు యావన్మంది బ్రతకడానికి మంచి దోహదం కల్పించారు. ఈ నేపథ్యంలొ ఈ రోజు చిన్న సినిమాలు విరివిగా వస్తున్నాయి. స్లాబ్ సిస్టం రద్దు చేయడం వల్ల చాలా సినిమాలు మొదటి వారం కలెక్షన్స్ తక్కువ ఉండడంవల్ల వెనుకకు వెళ్లే పరిస్థితి లేకుండా రెండు, మూడు వారాలు ప్రేక్షకులు

చూసే విధంగా అవకాశం కల్పించి తద్వారా సినిమా నిర్మాణం చేసే విధంగా దోహదం చేశారు. ఈ మధ్య కాలంలో సినిమా రంగంలో వచ్చిన ఒక పోకడ ఏమంటే ప్రత్యేకంగా కొన్ని సినిమా నిర్మాణ సంస్థలు సిండికేట్‌గా ఏర్పడి రాష్ట్రంలో ఉన్న అనేక థియేటర్లను తమ మోనోపలి చేసి దాని ద్వారా చిన్న సినిమాలను రిలీజు చేసుకోడానికి అవకాశం లేకుండా చేస్తున్నారు. ఏ రకంగా స్లాబ్ సిస్టం రద్దు చేసి చిన్న సినిమా నిర్మాణానికి దోహదం చేశారో, ఆ విధంగా ఈ గుత్తాధిపత్యాన్ని పోగొట్టి ఇతరత్రా చిన్న సినిమాలు రిలీజు కావడానికి అవకాశం కల్పించాలని మనవిచేస్తున్నాను.

డా. జె. గీతారెడ్డిః మా దృష్టికి తీసుకువచ్చారు. తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ గిడుగు రుద్రరాజుః సినిమా నిర్మాతలు సొంతంగా సిండికేట్‌గా ఏర్పడి రాష్ట్రంలో ఏ సినిమా రిలీజు చేయాలన్నా మినిమం 200 థియేటర్లలో ఉండే పరిస్థితి అధ్యక్షా. ప్రభుత్వం ఏదైనా డైరెక్షన్ ఇచ్చి చిన్న సినిమా నిర్మాతలను ప్రోత్సహించే విధంగా చేయాలి. రోజుకు నాలుగు షోలు ఉంటాయి. ఏదైనా ఒక షో చిన్న నిర్మాతలకు ఇచ్చే విధంగా లేకుంటే వారానికి ఒక రోజయినా చిన్న నిర్మాతలకు ఇవ్వగలగడం జరుగుతుందాఅని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా.జె. గీతారెడ్డిః గౌరవ సభ్యులు మంచి సూచనని ఇచ్చారు.

డా. కె. నాగేశ్వర్ ః న్న సినిమాల దర్శకులు వీధులలో ఆందోళన చేశారు. ఇదొక చిన్న మాఫియాలా తయారయింది. పెద్ద హీరోలు, పెద్ద నిర్మాతలు, నిర్మాణ సంస్థలు థియేటర్ నెట్‌వర్కింగ్ పెద్ద విష వలయంగా తయారయ్యారు. సమగ్రంగా పరిశీలించకపోతే చిన్న సినిమా నిర్మాతలు కాదు, ప్రేక్షకులు నష్టపోతారు. దీనికి సంబంధించి సమగ్రమైన పరిశోధనకి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా?

డా. జె . గీతారెడ్డిః ఇంతవరకూ ప్రభుత్వానికి ఎటువంటి కంప్లయింట్స్ రాలేదు. సభ్యులు చేసిన సూచనలను తప్పకుండా పరిశీలించి ఏ విధంగా సహాయం చేయగలుగుతామో అలా చేస్తాము. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు పాజిటివ్‌గా ఉన్నారు. అందరూ చెప్పినట్లు స్లాబ్ సిస్టం మేము తెచ్చాము. డా.రాజశేఖరరెడ్డిగారి ఆధ్వర్యంలో తప్పకుండా వీరికి న్యాయం చేసే విధంగా ఆలోచన చేస్తాము.

ఉ.11.10

ప్రైవేటు వాళ్లను స్టాప్ చేసే అథారిటీ మనకు లేదండి. వాళ్లు ఇంకొక షో ఎక్కువగా చూపించమని గౌరవ సభ్యులు శ్రీ గిడుగు రుద్రరాజు గారు కోరారు.

శ్రీ సింగం బసవ పున్నయ్య: మినీ థియేటర్లను ప్రభుత్వంవారు అక్కడక్కడ కట్టిస్తే .....

(సభలో నవ్వులు)

డా.కె. నాగేశ్వర్: అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, మా దృష్టికి రాలేదనడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. హైదరాబాద్ రోడ్లపైన చిన్న సినిమాల దర్శకులు బహిరంగంగా రోజుల తరబడి ఆందోళన చేసారు. రెండవది,

ప్రైవేటు వాళ్లను మేము స్టాప్ చేయలేమంటున్నారు. మంత్రిగారికి తెలుసు monopoly trade practices restrict చేయడానికి అమెరికాతో సహా ప్రపంచ వ్యాప్తంగా చట్టాలున్నాయి.

డా.జె.గీతారెడ్డి: అధ్యక్షా, ఇలాంటి సమస్యలు ఉన్నాయి కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రిగారు చొరవతో ఇవన్నీ పరిశీలించేందుకు ఒక కమిటీని వేస్తాం.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్: అధ్యక్షా, హౌస్ కమిటీ వేస్తున్నారా?

డా.జె. గీతారెడ్డి: తప్పకుండా మేము కమిటీ వేస్తున్నాం నాగేశ్వర్ గారు.. Terms of reference ఏమైనా ఉంటే, సూచనలు మీరు కూడా చేయొచ్చు.

డా. కె. నాగేశ్వర్: అధ్యక్షా, ఇది చిన్న విషయం కాదు. మంచి సినిమా పూర్తిగా చచ్చిపోతుంది. ఇవ్వాళ్ల మీరు వెళ్లి అడగండి, అక్కడ పెద్ద మాఫియా నడుస్తోంది.

డా.జె.గీతారెడ్డి: ఇందాక నేను చెప్పినట్లుగా ముఖ్యమంత్రిగారు కూడా సభలో ఉన్నారు కాబట్టి, వారు కూడా చొరవ తీసుకొని, ఒక కమిటీ వెద్దామని చెప్పాము. కమిటీకి నేను తప్పకుండా అష్యూరెన్స్ ఇస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అల్టిమేట్‌గా డెసిషన్ ఏమిటి?

DR. J. GEETHA REDDY : Sir Just I want to clarify here. ఇది ఒక కమిటీ to go into all the details అని. హౌస్ కమిటీ అని మాత్రం మీరు పొరపాటుగా అర్థం చేసుకోవద్దు.

## <u>టి.టి.డి. వారు వైద్య, దంతవైద్యశాలను స్థాపించుట</u>

ప్రశ్న నెం.19 (2779)

శ్రీ దాడి వీరభద్రరావు, డా. మసాల పద్మజ, శ్రీమతి నన్నపనేని రాజకుమారి;

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) తిరుమల తిరుపతి దేవస్థానం తన నిధులతో తిరుపతిలో వైద్య, దంత వైద్య కళాశాలను నెలకొల్పాలని ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా;

ఆ) టీటీడీ నిధులను రాష్ట్రంలోని వైద్య, విద్య లేదా ఇతర ప్రజా అభివృద్ధి కార్యకలాపాల కోసం వినియోగించడమవుతున్నదా;

ఇ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి;

ఈ) టీటీడీ నిధులను రాష్ట్రంలోని అట్టి కార్యకలాపాలకు వినియోగించడానికి టీటీడీ వద్ద ఏవేని ఇతర ప్రతిపాదనలు ఉన్నాయా?

దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ గాదె వెంకట రెడ్డి) :

అ) లేదండీ.

ఆ) అవునండీ.

ఇ & ఈ) తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలో ఒక కేంద్ర ఆసుపత్రిని, తిరుమలలో అశ్విని ఆసుపత్రిని, తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద హాస్పిటలు, వికలాంగుల కోసం బాలాజీ ఇన్‌స్టిట్యూట్ అఫ్ రీసెర్చ్, రీహ్యాబిలిటేషన్ (బిఐఆర్‌అర్‌డి) ను నిర్వహిస్తున్నది. వాటితోపాటుగా తిరుమల, తిరుపతి దేవస్థానం వారు ఆరోగ్యరంగం క్రింద 6 డిస్పెన్సరీలు, 3 ఫస్ట్‌ఎయిడ్ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. 3 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల చెవిటి, మూగ పిల్లల పునరావాసం కోసం శ్రవణం ప్రాజెక్టును కూడా ఆరోగ్యరంగం క్రింద చేపట్టడమయింది. విద్యారంగంలో 29 విద్యా సంస్థలు పనిచేస్తున్నాయి.

అదేవిధంగా, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి, తిరుమల తిరుపతి దేవస్థానం 2008-09 విద్యా సంవత్సరం నుండి ప్రారంభమయ్యే ప్రతి విద్యా సంవత్సరంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతిభావంతులైన 1000 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను మంజూరు చేస్తున్నది. నిత్యాన్నదానం పథకం క్రింద రోజుకు దాదాపు 40,000 మంది యాత్రికులకు అన్నదానం నిర్వహించడం జరుగుతున్నది. భారీ స్థాయిలో తిరుమలలో యాత్రికుల వసతికోసం వివిధ సత్రాలు/అతిథి గృహాలు, యాత్రికుల సౌకర్యాల సముదాయాలు వంటి సదుపాయాలను కూడా తిరుమల తిరుపతి దేవస్థానం సమకూరుస్తున్నది. 28,000 జంటలకు వివాహం జరిపించడానికి వీలుగా తిరుమల, తిరుపతి దేవస్థానం కళ్యాణమస్తు కార్యక్రమాన్ని కూడా చేపట్టింది. తిరుమల / తిరుపతిని సందర్శిస్తున్న యాత్రికులకు వివిధ ఇతర సౌకర్యాలు/సదుపాయాలను కూడా కల్పించడమవుతున్నది. అభివృద్ధి/సంక్షేమ కార్యకలాపాల అన్ని ప్రతిపాదనలను 1987, ఆంధ్రప్రదేశ్ ధర్మాదాయ, హిందూమత సంస్థలు, దేవాదాయ చట్టం (1987 లో 30వ చట్టం) లోని 111 విభాగం క్రింద చేపట్టడమవుతున్నది.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సాధారణ భక్తుల సదుపాయాలను పెంచడానికి తగినటువంటి చర్యలు తీసుకోమని దేవాదాయ శాఖను ఆదేశించినట్లుగా చూసాం. చాలా సంతోషం. ఇప్పుడు సాధారణ భక్తుల సంఖ్యను పెంచడానికి మీరేం చేస్తున్నారంటే, జయవిజయుల బొమ్మ దగ్గరే టర్న్ చేసేస్తున్నారు మొత్తం భక్తులందర్నీ కూడాను. కనీసం గర్భ గుడిలో ఒకటవ ద్వారం వరకు కూడా తీసుకుపోవడం లేదు. దాని మీద ఏమి అవుతుందంటే, కనీసం గర్భ గుడిలో ఒక ద్వారంలోకి వెళితేనే శాటిస్‌ఫ్యాక్షన్. నేను గర్భ గుడిలోకి వచ్చాను, దేవుడ్ని చూశాననే సంతృప్తి ఉంటుంది. గర్భగుడిలోకి వెళ్లకుండా, హాల్‌లో నుంచే డైరెక్ట్‌గా వెళ్లిపోయే పరిస్థితి వస్తుంది.

మిస్టర్ ఛైర్మన్: లఘు దర్శనం.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, మహాలఘు దర్శనం. ఒక గేటు దాటితే లఘు దర్శనం, ఆ బయట ఉంటే మహా లఘు దర్శనం, దానివల్ల భక్తులకు సంతృప్తి ఉండటం లేదు. కాబట్టి, దానిని కనీసం లోపలికి అంటే ఒక

ద్వారం ద్వారా గర్భ గుడి లోపలికి వెళ్లేటువంటి చర్యలు తీసుకుంటారా? అని అడుగుతున్నాను. తరువాత పోలీసులు యూనిఫాంతో గర్భ గుడిలోకి వచ్చేస్తున్నారు. అంటే విఐపీలు ఎవరైనా వస్తే, వాళ్లతో కలిసి యూనీఫాంతో లోపలికి వచ్చేస్తున్నారు. వాళ్లు అటు ఇటు మైక్స్ పట్టుకుంటారు, హ్యాండ్ సెట్స్ పట్టుకుంటూ, ఆ వాతావరణాన్ని చాలా కలుషితం చేస్తున్నారు. వాళ్లను రిస్ట్రిక్ట్ చేయడానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా?

తరువాత సేవా టిక్కెట్స్‌ను బ్లాకులో అమ్ముతున్నారనే విషయం మీద చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. వాటిని అరికట్టడానికి ఏవిధమైన చర్యలు తీసుకున్నారు. తరువాత, సేవలను రద్దు చేస్తామనేది పేపర్లో వస్తుంది. రద్దు చేయకుండా, ఎలాగూ మీరు లఘు దర్శనం, మహా లఘు దర్శనం అంతవరకూ ఎలాగో సాధారణ ప్రజలకు ఇస్తున్నారు. ఆ ముందు ప్లేసంతా ఖాళీనే కాబట్టి, ఆ సేవలను కొనసాగిస్తూ, నంబర్ తగ్గించి వాటి తాలూకు టిక్కెట్ల సంఖ్యను తగ్గించి, ఈ సాధారణ ప్రజల తాలూకు దర్శనానికి కూడా ఇంటరప్షన్ లేకుండా దానిని కంటిన్యూ చేయడానికి అవకాశం ఉంది. దానిని మీరు పరిశీలన చేస్తారా? తరువాత విఐపీ బ్రేక్ దర్శనం అంటున్నారు. విఐపీ బ్రేక్ దర్శనం చూస్తే, విఐపీల కంటే నాన్-విఐపీలే చాలా ఎక్కువ మంది కనిపిస్తున్నారు. పేరుకి విఐపీ బ్రేక్ దర్శనం టికెట్స్ ఎక్కువ అయిపోతున్నాయి. కాని విఐపీలకు దర్శనం మాత్రం సక్రమంగా జరగడం లేదు. దానిలో అందరూ కలిసిపోతున్నారు. చాలా ఎక్కువ మంది other than విఐపీలు ఉంటున్నారు. అసలు విఐపీలకు ఒక డెఫినిషన్ అంటూ ఉంది. దానిని ఏమైనా డిఫైన్ చేస్తారా? చేసి దానిని కొంచెం క్రమపద్ధతిలో నియంత్రించడానికి తగినటువంటి చర్యలు తీసుకుంటారా?

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, ఈ ప్రశ్న నిధులకు సంబంధించినది. కాని, భక్తులకు సంబంధించిన దర్శన వ్యవహారంలోకి వెళ్లిపోయింది.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, మా గౌరవ సభ్యులు ఇది నిధులకు సంబంధించినదని అన్నారు. నేను అడిగిన ప్రశ్నకు మంత్రిగారు చక్కగా క్లారిఫికేషన్ ఇచ్చారు. మీరు ప్రభుత్వ ఆసుపత్రి ఏమైనా పెట్టదల్చుకున్నారా? టీచింగ్ ఆసుపత్రి పెట్టదల్చుకున్నారా? డెంటల్ ఆసుపత్రి పెట్టదల్చుకున్నారా? కంటి ఆసుపత్రి పెట్టదల్చుకున్నారా? అని అడిగాం. స్టేట్‌మెంట్స్ వస్తున్నాయి, అదేం లేదని వారి నుండి సమాధానం వచ్చింది. I am satisfied with that reply. కాబట్టి, దానిని నేను టచ్ చేయలేదు. మిగిలిన సప్లిమెంటరీస్ అడిగాను.

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా, ముందుగా, తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో విద్యాపరమైన కార్యక్రమాలు చేస్తున్నందుకు మీకు అభినందనలు. ఇదేమాదిరిగా, నిజామాబాద్, నల్గొండ జిల్లాలో మెంటల్లీ రిటార్డెడ్ పిల్లల సంఖ్య దినదినం పెరుగుతున్నది. వారి గురించి కూడా మీరు ఏదైనా విద్యా పరమైన కార్యక్రమాలు చేయదల్చారా?

శ్రీ బి. చంగల్‌రాయుడు (అసెంబ్లి) : అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం వారు ప్రాణదానం ట్రస్ట్ అని ఒకటి పెట్టిన తరువాత దాతలంతా బాగా ఎక్కువ నిధులిచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిన తరువాత రోగులంతా ఆరోగ్యశ్రీ పథకం క్రింద ట్రీట్‌మెంట్ తీసుకోవడం వల్ల ప్రాణదానం ట్రస్ట్ డబ్బులు, ఖర్చు కాకుండా అట్లాగే మిగిలిపోయాయి. ఆ డబ్బుతో ఒక మెడికల్ కాలేజి పెట్టి అవసరమైనటువంటి సీట్లను పెంచి అక్కడ దాదాపు 550 సీట్లున్నటువంటి స్విమ్స్‌లో ఒక మెడికల్ కాలేజీని తీసుకురావాల్సిందిగా గౌరవ

ముఖ్యమంత్రిగారిని కూడా కోరడం జరిగింది. ఆ ట్రస్ట్ ఫండ్స్‌తో మెడికల్ కాలేజి పెట్టవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ. 11.20

శ్రీ గాదె వెంకట రెడ్డి : అధ్యక్షా, వీరభద్రరావు గారు అడిగిన ప్రశ్నకు నేను ఇచ్చిన సమాధానంతో సంతృప్తి చెందినందుకు అభినందనలు తెలియచేస్తున్నాను. రెండవది, ప్రశ్నకు సంబంధం లేకపోయినా ప్రజలకు, భక్తులకు సంబంధించిన సమస్యను సభ్యులు లేవనెత్తారు. నా దగ్గరున్న సమాచారం ప్రకారం క్లుప్తంగా సమాధానం తెలియచేస్తానని మనవి చేస్తున్నాను. పోలీసులు కూడా వి.ఐ.పిలతో వెంట వస్తున్నారు, లోపల తిరుగుతున్నారనే విషయాన్ని సూచించారు. దానిని కట్టుబాటు చేస్తామనే మాటను మీ అందరికి మనవి చేస్తున్నాను. మహా లఘు దర్శనం గురించి అడిగారు. తిరుమలలో ప్రతి రోజూ మహా లఘు దర్శనం ఉండదు. వారంలో మంగళ, బుధ, గురు, శుక్ర వారాల్లోనే మహా లఘు దర్శనం ఉంటుంది.

మూడవది, రామయ్య గారు మానసిక వికలాంగులకు విద్యావరమైన సహాయం చేసే విషయంలో ఏదైనా ప్రొపోజల్ వుందా అని అడిగారు. ఇంత వరకు టిటిడీ దేవస్థానం దృష్టిలో కాని, ప్రభుత్వ దృష్టిలో కాని లేదు. సభ్యులు చేసిన సూచనను టీటీడీ దేవస్థానం వారికి పంపిస్తాను. టీటీడీ బోర్డులో అంగీకరిచడానికి ప్రభుత్వం తరపు నుండి కూడా సూచన చేస్తాం. అవకాశం, అవసరం వస్తే తగిన చర్య తీసుకుంటామనే మాటను మనవి చేస్తున్నాను. టీటీడీ నిఘా విభాగాన్ని కూడా పటిష్టం చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. సపరేట్ ఆసుపత్రి పెట్టాలనే ఆలోచన ఉందా? లేదా? అని చంగల్ రాయుడు గారు అడిగారు. దీనికి సంబందించినంత వరకు, శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ గవర్నింగ్ కౌన్సిల్లో ముఖ్యమంత్రి గారు కూడా పాల్గొన్నారు. టీటీడీ ప్రాణదాన పథకం నుండి రూ.30 కోట్ల ఆర్థిక సహాయంతో రేణిగుంటలో మెడికల్ కాలేజీని పద్మావతి అమ్మవారి పేరిట పెట్టడానికి స్విమ్స్ ఆధ్వర్యంలో ఒక సమావేశం నిర్వహించడం జరిగింది. స్విమ్స్ డైరక్టర్ కన్వీనర్‌గా, ముఖ్యమంత్రి చైర్మన్ గా, ఆరోగ్య శాఖ మంత్రి వైస్-ఛైర్మన్‌గా, టీటీడీ ఛైర్మన్ రెండవ వైస్-ఛైర్మన్‌గా, తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సభ్యులుగా ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కాని, దీనిని స్విమ్స్ టీటీడీ బోర్డుకు ఇంతవరకు పంపించలేదు. టీటీడీ బోర్డుకు కనుక వస్తే తగిన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. తరువాత, కంచి కామ కోటి పీఠాధిపతి గారు మేము రూ.200 కోట్లు ఖర్చు పెట్టి ప్రత్యేక ఆసుపత్రిని నిర్మిస్తాం ఆలోచించవలసిందని కోరుతూ ప్రభుత్వానికి అప్లికేషన్ కూడా పెట్టడం జరిగింది. ఇంతవరకు దానిని వ్యతిరేకించడం కాని, అంగీకరించడం కాని జరుగలేదనే మాటను తెలియచేస్తున్నాను. ఈ విషయాన్ని కూడా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి ఆలోచించి అవకాశముంటే సహాయం చేస్తామని సభకు తెలియచేస్తున్నాను. తరువాత, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కలుగచేయాలనే విషయంలో ముఖ్యమంత్రి గారే చాలా ప్రాముఖ్యాన్ని ఇచ్చారు కాబట్టి వి.ఐ.పి దర్శన సమయాన్ని కొంత తక్కువ చేసి సామాన్య భక్తులకు ఎక్కువ సమయాన్ని కేటాయించాలనే ఆదేశాలను కూడా ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం కార్యనిర్వహణాధికారి, టీటీడీ కొన్ని కట్టుబాటులను కూడా చేస్తున్నారు. ఏ కార్యక్రమాలనైతే ఇ.వో. టీటీడీ చేపట్టారో వాటిని టీటీడీ బోర్డు కూడా ఆమోదించవలసిన అవసరముంది. దీని మీద చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి గారు తిరుమలకు వచ్చినప్పుడు ఏమైతే డైరక్షన్స్ ఇచ్చారో ఆ డైరక్షన్స్ ప్రకారమే ఈ నాడు వి.ఐ.పీ ల దర్శనానికి ఇస్తున్న సమయాన్ని తగ్గించడం జరిగింది. టీటీడి బోర్డు మీటింగులో ఆమోదం పొందితే, వి.ఐ.పీల దర్శనం రోజుకు ఒకసారి మాత్రమే జరిగేటట్లు చేయాలనే ఆలోచన ముఖ్యమంత్రి గారికి ఉంది. ఈ విషయం కూడా పరిశీలనలో ఉంది. సామాన్య భక్తులకు ఇంకా

మెరుగైన సౌకర్యాలు కలుగచేసి స్వామి వారి దర్శనం తొందరగా జరగడానికి చర్యలు తీసుకుంటామనే మాటను మనవి చేస్తున్నాను.

## గ్రానైటు పాలిషింగ్ యూనిట్లనుండి సీనరేజ్ చార్జీలు

ప్రశ్న నం. 20 (2373)

శ్రీ బి. చంగల్‌రాయుడు;

గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల నుండి నెలవారి ప్రాతిపదికపై సీనరేజ్ ఛార్జీలను వసూలు చేసే ప్రతిపాదనవున్న విషయం వాస్తవమేనా;

ఆ) సదరు ప్రతిపాదన వల్ల, రాష్ట్రంలో వున్న యూనిట్లు ఆర్థిక సంక్షోభం కారణంగా మూతబడ వచ్చునన్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, చిన్నతరహా యూనిట్లకు సదరు నిబంధనను సడలించడానికి ప్రతిపాదన ఏదైనా వుందా?

గనులు, భూగర్భ, చేనేత, జౌళి, నూల మిల్లుల శాఖ మంత్రి (శ్రీ బి. శ్రీనివాస రెడ్డి) :

అ) అవునండి.

ఆ) లేదండి. వాస్తవంగా, పరిశ్రమకు సంబంధించిన వివిధ సంఘాల అభ్యర్థనలను పరిశీలించిన తరువాత ఈ విధానాన్ని అమలు చేయడమయింది.

ఇ) మార్కెట్‌లో మాంద్యం కారణంగా ప్రభుత్వం ఇదివరకే సీనరేజ్ ఫీజును మొదటి సంవత్సరం 40 శాతానికి, రెండవ సంవత్సరం 20 శాతానికి తగ్గింపు నిచ్చింది.

శ్రీ బి. చంగల్‌రాయుడు : అధ్యక్షా, ప్రతి నెలా సీనరేజ్ ఛార్జీలు వసూలు చేయడం వల్ల కరెంట్ చార్జీలు కట్టడంలో ఏ మాత్రం కొంచెం ఆలస్యం జరిగినా విద్యుత్ సరఫరాను నిలిపి వేసే ప్రమాదం ఉంది. అప్పుడు మిల్లులను మూసి వేసే అవకాశం ఉంది కాబట్టి నెలకు ఒక్కసారి కాకుండా మూడు నెలలకు ఒక్కసారి సీనరేజ్ చార్జీలు వసూలు చేస్తే బాగుంటుందని ప్రభుత్వానికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. రెండవది, పాలిషింగ్ యూనిట్స్ ఉన్న చోట ఉదాహరణకు చిత్తూరు నుండి బెంగుళూరు వరకు, కడప నుండి తాడిపత్రి వరకు రోడ్డు ప్రక్కన పాలిషింగ్ వ్యర్థ పదార్థాలను వదలి వేస్తున్నారు. దీని మీద శ్రద్ధ పెట్టి ఆ విధంగా జరగకుండా చూడాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ : అధ్యక్షా, ఖమ్మం పట్టణంలో దాదాపు 300 నుండి 400 వరకు నిరుద్యోగ గ్యాడ్యుయేట్స్ స్వయం ఉపాధి కోసం పెట్టుకున్న చిన్న, చిన్న పాలిషింగ్ యానిట్స్ ఉన్నాయి. ఈ యూనిట్లన్నింటిలో కలిపి దాదాపు 40 వేల నుండి 50 వేల మంది వరకు వర్కర్స్ ఉన్నారు. సీనరేజ్ చార్జీలు ప్రతి నెలా వసూలు చేయడం వల్ల ఈ మొత్తం యూనిట్స్ మూతపడే ప్రమాదం ఉంది. మొదటి సంవత్సరం 40 శాతానికి, రెండవ సంవత్సరం 20 శాతానికి సీనరేజ్ ఫీజును తగ్గించడం జరిగినా, ఇంకా వారిని ప్రోత్సహించడానికి మరింత తగ్గించాల్సిన అవసరముందని మంత్రి గారికి ఈ సందర్భంగా మీ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ బి. శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, సీనరేజ్ చార్జీలు మూడు నెలలకు ఒకసారి వసూలు చేయాలని గౌ. సభ్యులు చెంగలరాయుడు గారు చేసిన సూచనను పరిశీలిస్తామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. క్వారీ దగ్గర డ్రెసింగ్ చేసుకొనే దానికి లేబర్ ప్రాబ్లమ్ ఎక్కువగా ఉండడం వల్ల చిన్న పరిశ్రమల వాళ్లు క్వారీ నుండి గ్రానైట్ రాక్స్‌ను చట్ట విరుద్ధంగా అక్రమంగా తెచ్చి ఫ్యాక్టరీలలో డ్రెసింగ్ చేసుకుంటున్నారు. చట్ట విరుద్ధంగా రాక్స్‌ను ట్రాన్స్‌పోర్టు చేసుకోవడంతో కొలతలలో కొన్ని ఇబ్బందులున్నాయి. సరిగ్గా పర్మిషన్లు ఇవ్వకపోవడం వల్ల లారీలను మధ్యలో ఆపితే నష్టపోయేది క్వారీ యజమానులే. అందువల్ల, పరిశ్రమ యజమానులే మెషిన్ల సామర్థ్యాన్ని బట్టి ప్రభుత్వం నిర్ణయించిన స్లాబ్ రేట్ల ప్రకారం డబ్బు చెల్లించేందుకు ముందుకు వచ్చారు. దానికి సంబంధించి చాలా అసోసియేషన్లు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురావడంతో ఆర్థిక మాంద్యం దృష్ట్యా ముఖ్యమంత్రి గారు పాజిటివ్‌గా రెస్పాండై స్లాబ్ రేటు మినహాయించడానికి, అలానే ఈ సంవత్సరం 40 శాతం సీనరేజ్ చార్జెస్ నుండి తగ్గించడానికి వచ్చే సంవత్సరం 20 శాతం తగ్గించడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ స్లాబ్ సిస్టమ్ కూడా కేవలం రెండు సంవత్సరాలకే అనుమతించడం జరిగింది. ఒప్పందం ప్రకారం రెండు సంవత్సరాల తరువాత ఏమైనా ప్రాబ్లమ్స్ ఉంటే సభ్యులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవడానికి పరిశీలన చేస్తామని సభకు మనవి చేస్తున్నాను.

MR. CHAIRMAN: We have completed all the questions. After the tea break, I will take up the general discussion on budget. Now, tea break for fifteen minutes.

(Then the House adjourned at 11.28 a.m., for fifteen minutes tea break)

మ. 12.00

(After tea break the House re-assembled at 12.07 p.m with the Hon'ble Chairman in the Chair)

MR.CHAIRMAN: All the papers are deemed to have been laid on the Table of the House.

**సభా సమక్షంలో ఉంచిన పత్రములు**

1) A copy of the 35th Annual Report of the Andhra Pradesh Industrial Infracture Corporation Limited for the year 2007-2008, as required under Section 619-A (3) of the Companies Act, 1956,

2) A Copy of the 31st Annual Report of the Andhra Pradesh Meat Development Corporation Limited for the year 2007-2008, as required under Section 619-A of the Companies Act, 1956, and

3) A copy of the 37th Annual Report of the Andhra Pradesh State Police Housing Corporation Limited for the year 2007-2008, as required under Section 619-A (3) of the Companies Act, 1956, together with the comments of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 2008.

**అర్జీల సమర్పణ**

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, డిగ్రీ కాలేజీల్లో, జూనియర్ కాలేజీలలో సుమారు 20 సంవత్సరములనుండి పార్ట్ టైం లెక్చరర్లుగా పనిచేస్తున్నారు. వారిని ఏప్రియల్‌లో తీసుకోవడం జూన్‌లో పోస్ట్ చేసుకోవడం మళ్లీ ఏప్రియల్‌లో పంపించడం జరుగుతున్నది. వాళ్లకు టైం స్కేల్ కూడా ఫిక్స్ చేయడమైనది. వాళ్లను రెగ్యులరైజ్ చేయవలసిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ పిటీషనును పంపిస్తున్నాను.

(గౌరవ సభ్యులు శ్రీ బి. మోహన్ రెడ్డి సదరు పిటీషను పత్రాలను ఛైర్మన్ గారికి అందించారు.)

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, విశాఖపట్టణం జిల్లా గంగవరం పోర్టు దగ్గర నిర్వాసితులైన వారితో ప్రభుత్వం 2008 మార్చిన ఒప్పందం కుదుర్చుకుంది. ఆ ఒప్పందం అమలుకు సంబంధించి బాధితులు సమర్పించినటువంటి పిటీషనును తమ ద్వారా ప్రభుత్వానికి అందచేస్తున్నాను.

(గౌరవ సభ్యులు శ్రీ ఎం .వి.ఎస్. శర్మ పిటీషన్‌ను సభకు సమర్పించారు.)

<u>సభా కార్యక్రమము</u>

<u>స్వల్పవ్యవధి ప్రశ్నల అనుమతి గురించి</u>

శ్రీ దాడి.వీరభద్రరావు : అధ్యక్షా, షార్ట్ నోటీసు ప్రశ్నలు, కాల్ అటెన్షన్లు, మరియు 311 వాటిని రేపటినుండి పోస్ట్ చేస్తే బాగుంటుంది. మేము కొన్ని షార్ట్ నోటీసులు ఇవ్వడం జరిగింది. 27 రోజులు శాసనసభ నడుస్తుంది. మనకు17 రోజులు సభ ఉంటుంది. 10 రోజులు మనకు ఉండవు కాబట్టి మేము చాలా ప్రశ్నలు ఇచ్చాము దయచేసి షార్ట్ నోటీసుప్రశ్నలను మిగతావాటిని అలౌ చెయ్యండి.

MR. CHAIRMAN : We will allow short notice questions from tomorrow.

మ. 12.10

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : మన హక్కులను కాపాడవలసిన బాధ్యత ఛైర్మన్‌గారి మీద ఉంది. ఏమీ తీసివేద్దామా అన్న యాంగిల్ వద్దండీ. అన్నీ పెట్టి, టైమ్‌ని ఎలా ఎడ్జస్ట్ చేద్దామా అని చూద్దాము. We will fully co-operate with you Sir. All Short-notice Questions, Call attentions and 311 should be posted. House Sanctity అసలే వేరే రకంగా ఇబ్బందులు వస్తున్నాయి. ప్రతిసారీ మేము చెబితే బాగుండదు.

MR.CHAIRMAN : Now, on the general discussion.

<u>2009-10 సంవత్సరమునకు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ (కొనసాగింపు)</u>

శ్రీ పాలడుగు వెంకట్రావు : అధ్యక్షా సభలో రోశయ్య గారు లేరు.

మిస్టర్ ఛైర్మన్ : సభలో సీనియర్ మినిస్టర్లు చాలా మంది ఉన్నారు. మీరు చెప్పే విషయాలను వారు నోట్ చేసుకుంటారు. మీరూ మినిస్టర్‌గా చేశారు. హౌస్ అంతా నిండుగా ఉంది కాబట్టి కొనసాగించవచ్చు. There are number of senior Ministers like Sri Ponalla Lakshmaiah, Smt. P.Sabitha Indra Reddy, and Smt.D.K.Aruna. You want full quorum?

శ్రీ పాలడుగు వెంకట్రావు (అసెంబ్లి) : పెద్దలు రోశయ్యగారు పెట్టిన బడ్జెట్ ఏదైతే ఉన్నదో, దీనిని మేము సంపూర్ణంగా బలపరచడం, రెండవది దీనిలో ఉన్నటువంటి ఇబ్బందులను చూపెట్టడం నా బాధ్యత అనుకుంటున్నాను. మొట్టమొదటగా ఈ రోజు శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి నూరవ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఒక

విషయాన్ని చెప్పదలచుకున్నాను. నిన్నటిరోజున సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావు మాట్లాడినటువంటి విషయాన్ని తీసుకుంటే ...

మిస్టర్ ఛైర్మన్ : ఒక్క నిముషం వెంకట్రావుగారు ఆఫీసర్స్ గ్యాలరీలో ఫైనాన్స్ డిపార్టుమెంట్ వారు ఎవరైనా ఉండాలి. లేదా I will give a direction. That is important.

(సదరు అధికారులు లేరని, శాసన మండలి అధికారులు ఛైర్మన్‌కు తెలియజేశారు.)

శ్రీ పాలడుగు వెంకట్రావు : పెద్దలు దాడి వీరభద్ర రావు గారు మాట్లాడుతూ... నేను నెగెటివ్‌గా మాట్లాడానని మాత్రం కాదు... అధికారులందరూ (*) లాగా పనిచేస్తున్నారు, వాళ్లు చేయవలసిన ధర్మాన్ని నిర్వర్తించడం లేదనే మాట చెప్పడం జరిగింది. అందుకు నేను నిన్ననే అభ్యంతరం చెప్పాను. ఆ విషయాన్ని ఈ రోజు కూడా రిపీట్ చేసి నేను పోరాడడమే కాదు, ఆ అధికారవర్గమే బ్రిటీష్ వాళ్ళ తరఫున మనకు అందివచ్చినటువంటి వర్గం. ఆ వర్గం ద్వారానే అనేక కార్యక్రమాలను ఈనాడు భారతదేశంలో అభివృద్ధి చేస్తున్నాము. ఆ విషయంలోనే నేను వీరభద్రరావుగారికి చెప్పదలచుకున్నదేమిటంటే నా అనుభవం నాది, ఆయన అనుభవం ఆయనది. నాకు టంగుటూరు ప్రకాశం పంతులుగారు దూరంగా తెలుసు. దగ్గరగా చూడలేదు. కానీ ఎవరినైనా "ఏరా" అని పిలివగలిగేటటువంటి మహా నాయకుడు ఆయన. కలెక్టర్లను కూడా ఏరా అని పిలిచేవారని పెద్దలు చెబుతారు. నాకయితే తెలియదు. నీలం సంజీవరెడ్డిగారిని దగ్గర నుంచి చూశాను. "ఏమప్పా " అనే వారు. ఒకసారి బ్రహ్మానంద రెడ్డి గారి దగ్గర నేను మరికొంతమంది కూర్చుని ఉన్నాము. చాలామంది మంత్రులు, ఎం.ఎల్.ఏ.లు ఉన్నారు. వారందరూ ఆయనను కలిసి నాకు ఆ పని కాలేదు, ఈ పని కాలేదని ఆఫీసర్ల మీద కంప్లైంట్ చేస్తున్నారు. వీరభద్రరావు గారు అన్న మాట కోసం చెబుతున్నాను అప్పుడు ఆయన ఒక మాట అన్నారు. మీరు అన్నీ చెబుతారు. వాళ్ళందరూ మన పిల్లలే కదా చదువుకున్నారు. మనకన్నా వాళ్ళకి ఎక్కువ జ్ఞానం ఉంటుంది. వాళ్లు ఐ.ఏ.ఎస్. పాసయ్యారు. ఎం.ఏ.లు, లా పాసయినవారున్నారు. వాళ్ళందరూ మనని ఎడ్యుకేట్ చేస్తారు. ఈ ప్రభుత్వాన్ని నడపడంలో వాళ్లే ప్రాధాన్యత తీసుకుంటారు. మేమేమో గ్రామాలకు చర్చలకు వెళ్ళం, మా పనులు ఏమన్నా ఉంటే వాళ్ళకు చెబుతాము. దానిమీద ఈ దేశం నడుస్తుందే తప్ప అధికారులను వేరే అనడం మంచిది కాదని చెప్పి ఆ రోజున బ్రహ్మానందరెడ్డిగారు చెప్పారు. ఈ రోజున నూరు సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా అనుకోకుండా బ్రహ్మానందరెడ్డిగారి పేరు నేను తీసుకోవలసి వచ్చింది. వీరభద్రరావుగారికి మనవి చేసేది ఏమిటంటే ఒకరిని కాదు, కలిసికట్టుగా ఉన్న ఆఫీసర్లని తీసుకుంటే నేను వాళ్ళ పేర్లు తీసుకోకూడదు కానీ శ్రీ నరసింహం, శ్రీ ఎం.టి. రాజు దగ్గర నుంచి అనేకమంది వారి యొక్క జ్ఞానం ఈ దేశానికి ఎంత ఉపయోగపడింది అంటే ఈ రోజున బజార్లో ఈ మాత్రం రాజకీయ నాయకులుగా గుడ్డలు కట్టుకుని బయటకు రావడమంటే, ఆ చేసినటువంటి ఉద్యోగస్థులు ఎవరైతే ఉన్నారో ఈ దేశానికి చుక్కానుల్లాగా వాళ్లు పనిచేశారు. ఈ రకమైనటువంటి భాష మనం అనకూడదనేటటువంటి మాట కోసం నేను ఈ రోజున ఆ విషయాన్ని తీసుకోవలసివచ్చిందని మాత్రం మనవిచేస్తున్నాను.

---

(*) Expunged as ordered by the Chair.

పెద్దలు రోశయ్యగారు ప్రవేశ పెట్టినటువంటి ఈ బడ్జెట్ మొదటగా మూడవ పేజీలోనే "అంతర్జాతీయ ఒడిదుడుకులను బట్టి, ఆర్థిక ఒడిదుడుకులను బట్టి నేను కొంచెం అటూ ఇటూగా ఉండవలసిన అవసరం వచ్చిందని " చెప్పారు. నేనేమంటున్నానంటే అంతర్జాతీయ ఒత్తిడులు ఆర్థికంగా ఉన్న మాట నిజం. అవి మన బడ్జెట్‌ని పెద్దగా ఎఫెక్ట్ చేసేటటువంటి ఆర్థిక ఇబ్బందులని నేను అనుకోవడం లేదు. కేంద్రంలో ఉన్నటువంటి బడ్జెట్, ఆ బడ్జెట్ మీద కూడా ప్రభావం పడవలసినవసరం ఉందని నేను అనుకోవడం లేదు. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం. జపాన్ మిగతా ఇతరదేశాలను ఆర్థిక పరంగా తీసుకుంటే మన దేశంది ఏ దేశానికీ కూడా తక్కువ ఉన్నటువంటి స్థాయి కాదు. వాళ్ళ మూలంగా వచ్చేటటువంటి repercussions మన దేశం మీద పడాలంటే అది పడవలసినటువంటి అవసరం లేదని మాత్రమే నేను చెప్పదలచుకున్నాను. జపాన్ దేశానికి ఉన్నటువంటి అప్పులు, దానికి ఉన్న సంపద తీసుకుంటే, 1 :7 లో ఉన్నారు. అలాగే అమెరికా దేశం కూడా అప్పుల ఊబిలోనే ఉంది. కాబట్టి మనము ఇక్కడ ఏదో చిన్న అప్పు ఉందని భయపడాల్సిన అవసరం లేదు. రోశయ్య గారు చాలా జాగ్రత్తగా ఈ బడ్జెట్‌ని ప్రవేశపెట్టడం జరిగింది. చివరలో ఏమని చెప్పారంటే రూ. 16,000 కోట్ల రూపాయలు లోటు బడ్జెటు ఉందని, దీనిని సరిచేసుకోవలసినవసరం ఉందని అన్నారు.

అదృష్టం కొద్దీ ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. రూ. 16,000 కోట్లు it is too small an amount to 8 crore people. 30% of people are below the poverty line. అలా ఎందుకంటున్నాను అంటే సంపద ఎక్కడ ఉన్నదో తెలుసు. మన కళ్ళ ముందు ఎక్కడ చూసినా ఒక వర్గమేమో 30 శాతం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వాళ్ళు నా కళ్ళ ముందు నిక్కర్లు లేకుండా కనపడుతున్నారు. బడికి వెళ్ళి చదువుకోలేని పరిస్థితిల్లో ఉన్నారు. నేను ఒక వర్గాన్ని చూస్తున్నాను – ఒక ఇంట్లో 20 ఏసీలు, ఒక ఇంట్లోనే 10 ఏసీలు, 10 చిన్న కార్లు, ఈ మొత్తం హైదరాబాదునే హోరిజంటల్‌గానో, వర్టికల్ గానో కోసి ఏ ముక్కలు ఎక్కడ ఉన్నాయో చూసుకుంటే ... ఎవరికైనా బాధ కలిగితే చెప్పలేను... Neo rich ఏదైతే ఉందో వాళ్లే ఈ 16,000 కోట్ల రూపాయలు వాళ్ళు అనుకుని, లేకపోతే మనమనుకుని, ఈ మొత్తం లోటుని తీర్చడం అంత పెద్ద కష్టమని నేను అనుకోవడం లేదు. వైజాగ్ దగ్గర నుంచి, తిరుపతి దగ్గర నుంచి తీసుకుంటే ఈ multi richness ని మనం టచ్ చేయకుండా అవసరం వచ్చినప్పుడు మనం బహిరంగంగానే తీసుకోవలసిన అవసరం వస్తుంది. మనం left thinking తోనే వెళ్ళవలసినవసరం వస్తుంది. మనం 8 కోట్ల ప్రజలకి సమాధానం ఇవ్వవలసి వచ్చినప్పుడు 16,000 కోట్ల రూపాయలు చాలా తక్కువ డబ్బుగా ఈ రాష్ట్రంలో ఉంది. మిగతా రాష్ట్రాలు నాకు అనవసరం. ఇంత డబ్బు మనకు పెద్ద డబ్బు కాదు. అనేక అవకాశాలను మనము వదిలిపెట్టేశాము. ఎక్కడ వదిలిపెట్టారని ఎవరైనా అనుకోవచ్చు. ఉదాహరణ మాత్రం ఇస్తాను. ప్రైవేటు బస్సులు తీసుకోండి, గవర్నమెంట్‌లో ఆర్టీసీ బస్సులు తీసుకోండి, అన్ని కష్టాలు ఆర్టీసి పడుతుంది. చిన్న పల్లె గ్రామానికి ఆర్టీసి వెళ్ళాలి. చిన్న చిన్న కష్టాలన్నీ ఆర్టీసీ భరించాలి. ఆ బాధలన్నీ ఆర్టీసీ కార్మికులు భరించాలి. కానీ ఇక్కడ నుంచి విశాఖపట్టణం గానీ, కాకినాడ కానీ ఏ దూర ప్రాంతానికి వెళ్ళాలన్నా ఎక్కువ ప్రైవేట్ బస్సులు వెడతాయి. షిర్డీగానీ, బెంగుళూర్ కానీ పెద్ద పెద్ద బస్సులు గరుడ, వాల్వో బస్సులే ఎక్కువ. వాళ్ళకి వచ్చే ఆదాయం మన వాళ్ళకు రాదు. కొన్ని వేల బస్సులు ఉన్నాయి. నేను ఒక్క ఉదాహరణ మాత్రమే ఇవ్వాలని అనుకున్నాను.

మ.12.20

నేనేమి వ్యక్తిగతంగా మాట్లాడవలసిన అవసరం లేదు. మనకు కలిగే ఈ పదహారు వేల కోట్ల రూ.ల ద్రవ్యలోటును ఏ విధంగా రీఇంబర్స్ చేసుకోవచ్చు? కొంచెం కఠినంగా ఉండవలసిన అవసరం ఉంది. ఎందుకు నేను అంటున్నాను అంటే, నా అదృష్టమో, ఇంకొకటో తెలియదు కాని పోయినసారి నేను బడ్జెట్ మీద

మాట్లాడుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు, ఇప్పుడు మాట్లాడుతున్నప్పుడు కూడా వారు ఇక్కడ ఉన్నారు. నిన్న ముఖ్యమంత్రిగారు పార్టీ మీటింగులో మాట్లాడుతున్నప్పుడు చూశాను. అసలు రాజశేఖర్‌రెడ్డిగారిని నేను ఇప్పుడు చూడటం లేదు. పూర్తిగా మారిపోయిన రాజశేఖర్‌రెడ్డిగారిని చూస్తున్నాను. He is reaching the stage of statesman. ఆయన మన మళ్లీ పూర్వపు రాజశేఖర్‌రెడ్డి అయ్యే సమస్యే లేదు. ఈ సందర్భంగా సి.ఎం.గారికి నేను మనవి చేస్తున్నాను. టి.వి. ఛానళ్లో నేను అయిదుసార్లు చూశాను. కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో గాని, వీడియో కాన్ఫరెన్స్‌లో గాని, లేకపోతే ఇంకొక కాన్ఫరెన్స్‌లో కాని చూశాను ముఖ్యమంత్రిగారు అధికారులతో చెప్పారు మీరు కఠినంగా ఉండండి, మీరు రైడ్స్ చేయండి, ధాన్యం ఎక్కడ ఉందో బయటకు తీయండి, కందులు ఎక్కడ ఉన్నాయో బయటకు లాగండి, మీరు చేసే దాంట్లో ఎవరూ ఇంటర్‌ఫియర్ కారు, I am leaving it to you అని బ్యూరోక్రసీకి చెప్పడం జరిగింది. బ్యూరోక్రసీకి చెప్పిన తర్వాత, వారు రైడ్స్ చేస్తున్నారు. I am seeing. నేను కూడా గతంలో సివిల్ సప్లయిస్ మినిస్టర్‌గా చేశాను. ఏ విధంగా రెయిడ్స్ జరుగుతాయో తెలుసు. అధికారులు ఇప్పుడు రైడ్స్ నిర్వహిస్తున్నారు. అయితే నాకు మనసులో కక్ష ఉంది. విపరీతమైన బాధ ఉంది. ఏ ఒక్క రైస్ డీలరు అయినా, ఏ ఒక్క పప్పుధాన్యాల డీలరు అయినా తనంతట తానుగా "ముఖ్యమంత్రిగారు వార్నింగ్ ఇచ్చారు, ఆఫీసర్స్‌ను రేయిడ్స్ చేయమన్నారు, ఇదిగో నా దగ్గర వేయి బస్తాల ధాన్యం ఉంది, లేకపోతే వేయి బస్తాల సన్న బియ్యం ఉన్నాయి, లేకపోతే కందులు ఉన్నాయి, లేకపోతే ఇంకొకటి, ఇంకొకటి ఉంది, సారీ, ఇప్పుడు ఈ రాష్ట్రం కష్టాల్లో ఉంది, ఆ కష్టాల్లో నేను కూడా పాలుపంచుకుంటాను, ఈ సరుకు నాకు అవసరం లేదు, ఎంతవరకు ఉండాలో అంత వరకే ఉంచుకుంటాను, సెంట్రల్ వేర్ హౌజింగ్ నిబంధనల ప్రకారం ఎంత వరకు ఉండాలో, రాష్ట్ర వేర్ హౌజింగ్ నిబంధనల మేరకు ఎంతవరకు ఉండాలో, అంతవరకే సరుకు నిల్వ చేసుకుంటాను" అని చెప్పి, మిగతా ధాన్యాన్ని అప్పజెప్పడానికి ఒక్క మనిషి కూడా బయటకు రాలేదు. అది నల్గొండ కావొచ్చు, గుంటూరు కావొచ్చు, లేకపోతే కృష్ణా కావొచ్చు, కాకినాడ కావొచ్చు. ముఖ్యమంత్రిగారు ఒక్క మాట చెప్పిన తర్వాత కూడా, నా దగ్గర ఇంత సరుకు ఉంది అని చెప్పని వాడిని పోలీసు స్టేషన్‌కు అందరూ చూస్తుండగా, నడిబజారులో నడిపించి, తీసుకుని వెళ్లి కూర్చొండబెట్టండి. అలా ఇద్దరు, ముగ్గురు పెద్ద పెద్ద డీలర్లను పోలీసు స్టేషనులో కూర్చోబెడితే, ఎక్కడెక్కడ ఏ యే గోదాముల్లో ఎంతెంత సరుకు ఉందో బయటకు రావడానికి అవకాశం ఉంటుంది. ముఖ్యమంత్రిగారిని గౌరవించాలా వద్దా? ఈ రాష్ట్ర నాయకుడిని గౌరవించాలా వద్దా? ముఖ్యమంత్రి మాటను గౌరవించని వాళ్లను మనమెందుకు గౌరవించాలి? వద్దు. ఆ విధంగా రేయిడ్స్ జరిపినపుడు బయటపడిన ధాన్యాన్ని చౌకధరల దుకాణాల ద్వారా ప్రజలకు అందించమని కొంత మంది అంటున్నారు. అదేమి న్యాయం? నా సంపద అంతా ఏమైంది? నా సంపద అంతా మీ ఇళ్లల్లో మూల్గుతున్నది. ఏదో టి.వి. ఛానల్‌లో ఎవరి ముందో ఒక మైక్ పెడితే, వారు అంటున్నారు కందులు ఇవ్వలేదని. పాపం వారికి తెలియదు, ఈ సంవత్సరం కంది పంట లేదని, కందులు సరిపడ పండలేదని తెలియదు, ధాన్యం పండలేదని తెలియదు. వారిని నేను తప్పు పట్టడం లేదు. కాని టి.వి. ఛానల్‌లో ఒక ప్రోగ్రామ్‌లో క్యాజువల్‌గా అన్న ఒక్క చిన్న మాట పట్టుకుని చాలా పెద్ద చర్చ జరిగింది. నాకు చాలా కష్టంగా ఉంది. మంత్రి జూపల్లి కృష్ణారావుగారు ఏమన్నారు? సన్న బియ్యం మాని, దొడ్డు బియ్యం తినమని చెప్పలేదు. రాష్ట్రంలో ఇప్పుడు ఎదుర్కొంటున్న కష్టాన్ని చెప్పారు. నేను మీడియాలో చూశాను. మంత్రిగారు అన్న చిన్న మాటను పట్టుకుని చిలవలు పలవులుగా చేసి అంతా మాట్లాడుతున్నారు. నేను స్వయంగా చూశాను. నాకు బాధ కల్గింది. అందుకే నేను ఏమంటున్నాను అంటే, ఇక్కడ ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఉన్నారు, ఒక్క డీలరునైనా పట్టుకుని, నడిబజారులో అందరూ చూస్తుండగా తీసుకెళ్లండి. చిన్నకారులో కూర్చోబెట్టి పోలీసు స్టేషనుకు తీసుకుని వెళ్లితే కుదరదు, నడిపించుకుంటూ తీసుకుని వెళ్లి పోలీసు స్టేషన్‌లో కూర్చోబెడితే, సరుకు బయటకు రావడానికి ఆస్కారం ఉంటుంది. అందుకని నేను మనవి చేస్తున్నాను ఈ సంవత్సరపు మన ద్రవ్య లోటును ఏ విధంగా పూడ్చుకోవడానికి అవకాశం ఉందో మార్గాలు సూచిస్తున్నాను.

నిన్న అసెంబ్లీలో ఏం మాట్లాడారో నాకు తెలియదు. ధరావరల గురించి మాట్లాడకుండా ఒకరికొకరు సవాళ్లు విసురుకున్నారని చెప్పడం జరిగింది. నేను ఇక్కడ నుండి మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో ఉన్న మధ్య దళారుల వల్ల మనం ప్రజల వైపు నుండి ఒక్క మాట కూడ పడవలసిన అవసరం లేదు. మధ్య దళారుల వల్ల మాట పడవలసిన అగత్యం ఈ ప్రభుత్వానికి లేదు. కాబట్టి మీ మంత్రులు ఇటువంటి వాటిపై ఏ రకంగా చర్య తీసుకోవాలో మనవి చేస్తున్నాను.

నేను ఈ సందర్భంగా ఒక విషయం మనవి చేస్తాను. ముఖ్యమంత్రిగారు మూడు విషయాల్లో మొక్కల్ని నాటుతున్నారు. He is trying to reap the fruits. ఒకటి విద్య మీద. విద్యా రంగం కేటాయింపులు చూసినట్లయితే, సుమారు రెండు వేల కోట్ల రూపాయలకు పైగా బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు సంబంధించి స్కాలర్‌షిప్పులు మంజూరు చేయడం కాని, ఫీజుల రీఇంబర్స్‌మెంట్ గాని చేస్తున్నారు. ఇంతవరకు భారతదేశంలో ఎక్కడా ఈ విధంగా జరగలేదు. I do not think nowhere in the entire world it is done.

(చైనా దేశంలో ఉందని ఒక గౌ.సభ్యుడు అన్నారు)

China is entirely different. You cannot compare China with eastern countries. మనకు ఉన్న ఎకానమి వేరు, మన పరిస్థితులు వేరు. మనలాంటి పరిస్థితులున్న దేశం, ఈ ప్రపంచంలో ఎక్కడైనా, ఏ డెమక్రాటిక్ దేశంలో కాని, క్యాపిటలిస్టు దేశాల్లో కాని, ఇంత పెద్ద మొత్తంలో సోషల్ వెల్ఫేర్ మెజర్స్ తీసుకున్న దేశం ఎక్కడైనా ఉందా? ఎక్కడా లేదని నేను అంటున్నాను. క్యాపిటలిస్టు దేశాల్లో అయితే vested interests ఉండొచ్చు, కాని ఇక్కడ ఆ విధంగా vested interest లేకుండా మధ్యే మార్గంగా మన పేద విద్యార్థుల్ని ఆదుకునే విధంగా చదువు మీద పెట్టుబడి పెడుతున్నారు మన ముఖ్యమంత్రిగారు. అయితే మన ముఖ్యమంత్రి ఈ విధంగా విద్యా రంగంపై పెడుతున్న ఇన్‌వెస్టుమెంట్ యొక్క ఫలితం ఈ రోజు కనపడదు. ఇంకొక రెండు, మూడు సంవత్సరాలు పడుతుంది. ఐఐఐటి కానివ్వండి. ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు కానివ్వండి, వాటిపై మనం చేసే ఇన్‌వెస్టుమెంట్ ఏదయితే ఉందో, దానిని ఆధారంగా చేసుకుని మన పేద బిడ్డలు ఎవరయితే పైకి రాబోతున్నారో , మరో రెండు, మూడు సంవత్సరాల్లో వాటి ఫలితాల్ని మనం చూడబోతున్నాము. ఎప్పుడైతే వాళ్ల పైకి వస్తారో, వాళ్లే మనకు డబ్బు, వాళ్లే మనకు సంపద. వాళ్ల జ్ఞానం విపరీతమైన పెట్టుబడిగా మారే అవకాశం మనకు ఉంది.

రెండోది, ప్రపంచమంతా మారిపోతున్నది అని అంటున్నాము. ఏం మారిపోతున్నది అంటే, చాలా మంది గ్రామాల్లోని భూములను వదులుకొని అర్బన్ ఏరియాల వైపు వెళ్లిపోతున్నారు. వెళ్లిన తర్వాత, ప్రత్యేకంగా మన దేశాన్ని మనం కాపాడుకోవాలంటే, మన భూమి మీద పండే పంటను మనం కాపాడుకోవాలి తప్ప మరొక మార్గం లేదు. మనం అన్నం తింటే తప్ప వేరే పని చేయలేము. ఏ పని చేయాలన్నా తిండి లేకపోతే చేయలేము, కూరగాయలు లేకపోతేం మనం ఏ పని చేయలేము. రష్యాలో ఉన్న భూమి వేరు, అమెరికాలో ఉన్న భూమి వేరు. మనకు ఉన్న భూమి వేరు. వాళ్ల భూ విస్తీర్ణంలో రెండవ వంతు, మూడవ వంతు కూడా మన భూభాగం లేదు. అటువంటి ఈ భారత దేశంలో, 115 కోట్ల మంది జనాభా ఉన్న ఈ దేశంలోని ప్రజలకు కనీసం మూడు, నాలుగు నెలలకు సరిపడ ఆహారధాన్యాలు గోదాముల్లో స్టాకు ఉండాలి. ఈరోజు అది లేదు. కలకత్తాలో ఒక రోజున అమర్త్యసేన్ వంటి పది మంది పెద్ద పెద్ద ఆర్థిక శాస్త్రవేత్తలతో, వాజ్‌పేయి గవర్నమెంట్ ఉన్నప్పుడు వారి సమక్షంలోనే ఒక సమావేశం జరిగినప్పుడు, ఒకాయన పక్కున నవ్వి, ఎందుకు నవ్వాడో కూడా ఆయనే

సమాధానం చెప్పుకున్నాడంట. గోడౌన్స్ నిండా ధాన్యం ఉంది, కాని భవిష్యత్తులో బడి పిల్లలకు పెట్టడానికి వీల్లేకుండా ఉంది, ఆ ధాన్యాన్ని అంతా పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ కింద తీసుకుని రావడానికి మీ దగ్గర ఏమీ లేదు, మరో పక్క ధాన్యం గోదాముల్లో మూల్గుతున్నది, చెడిపోతున్నది అని అన్నాడంట. కాని నేను ఇప్పుడు అంటున్నాను, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో , నేనేదో ముఖ్యమంత్రిగారిని పొగడాలనే ఉద్దేశ్యంతో అనడం లేదు, వారు జలయజ్ఞం కార్యక్రమం కనుక తీసుకోకపోతే, ఈ రాష్ట్రం నాశనం అయిపోతుంది అంటున్నాను.

మ.12.30

కూడు లేకుండా పోతుంది. రెండుపూటలా తినడానికి లేకుండా పోతుంది. ఈ రోజు రెండుపూటలా కనీసం ఇంకా 10 శాతం మంది ప్రజలు తినడంలేదు. మీరు ధాన్యం పండించాలంటే 1 కోటి 25 లక్షల ఎకరాలు సాగులోకి తేకుండా, ఆంధ్రరాష్ట్రాన్ని ప్రొడక్టివ్ స్టేట్‌గా దేంట్లో తెస్తారు? ఎందులో ప్రొడక్షన్? కంప్యూటర్ల ద్వారానా లేక ఇతర మార్గాల ద్వారానా? మనం నుంచున్న భూమి మనకు ప్రొడక్షన్ ఇస్తుంది అని నేను చెప్పడమే కాదు. 1977 లో ఒక ఆర్థిక శాస్త్రవేత్త ఒక మీటింగ్‌కు వెళ్లినపుడు ఏమన్నారంటే ఆప్టిమం పాప్యులేషన్ గురించి ఫీల్ కాకూడదు. భూమి మీద పండే పంటలో ఆప్టిమం ప్రొడక్షన్ లేదు. కాబట్టి ఒకప్పుడు వెస్ట్ గోదావరి జిల్లాలో ఎకరానికి 10, 20 బస్తాలు పండితే సుబ్రహ్మణ్యంగారు అక్కడ కలక్టర్ అయిన తరువాత 40 బస్తాలు వస్తున్నది. ఫ్యామిలీ ప్లానింగ్ గురించి వర్రీ కావనవసరం లేదు. Nature will take care of it and use this course in the Law మీ తీసుకోవలసినది ప్రొడక్షన్ మీద కాన్‌సన్‌ట్రేట్ చేయడం, ఇప్పుడు భూమి 40, 60 బస్తాలు ఇస్తే రేపు 100 ఇచ్చే అవకాశం ఉంటుంది. ఇది సైంటిఫిక్ మెజర్ అని నోబుల్ ప్రైజ్ విన్నర్ చెప్పారు. కాబట్టి ప్రొడక్షన్ భూమి ద్వారా పెంచుకునేందుకు ఆలోచన చేయాలి. బడిపిల్లలు కూడా రేపు ఆదాయంగా మనకు మారుతారు. మనకున్న 40 లక్షల డెల్టాకు ఈరోజు గోదావరి, కృష్ణా నీరు వచ్చి పడకపోతే రేపు మిగతా డెల్టాను ఆధారం చేసుకుని మా మెట్టప్రాంతాలవారు బ్రతకాలా? ఇక్కడ చూసుకోవలసింది ప్రతిచుక్క నీరు భూమి మీదకు వెళ్లవలసిన అవసరం ఉంది. The moment we got independence, no drop of water should go to sea మావో ట్సుసిన్ నీటికి ఎక్కడికక్కడ బండ్స్ వేయండి అన్నారు. అప్పుడు మొత్తం దేశమంతా ఫెర్టిలిటీ, ప్రొడక్షన్‌కు వచ్చింది. ఖచ్చితంగా కృష్ణా, గోదావరి వాటర్ ఏదైతే రెండూ కలిసి లీడ్ చేసుకుంటున్నామో ఈ వాటర్ మనకు ప్రాణదాత, ప్రాణవాయువు అవుతుంది, అదే ఈ రాష్ట్రాన్ని బ్రతికించే సంపద అవుతుంది. మన ముఖ్యమంత్రిగారు రఫ్‌గా ఉండలేదు గట్టిగా మాట్లాడలేరు. He has reached the stage of a statesman. ఇతరులను రెస్పెక్ట్ చేస్తారు. ఉదాహరణకు ఢిల్లీ వెళితే పవార్ గారితో మాట్లాడాలంటే చాలా మర్యాదగా మాట్లాడుతారు. 1980లో ఉన్న వై ఎస్ ఆర్‌గారు వేరుగా మాట్లాడుతారు. ఇప్పుడు ఉన్న వై ఎస్ ఆర్‌గారు ఆ విధంగా మాట్లాడలేరు. ఢిల్లీ వెళ్లి పెద్దలందరితో మాట్లాడారు. మాకు రెండు ప్రాజెక్టులయినా కనీసం నేషనల్ ప్రాజెక్టులు తీసుకోవాలని అడిగారు. ఈ అడగడం శాస్త్రీయమయింది. ఈ దేశంలో ఇది సరైన మాట. చాలామంది పెద్దలు టివిలలో చర్చ జరిగినపుడు, పూర్వం భాక్రానంగల్ తీసుకున్నారు, అది నాలుగు రాష్ట్రాల ప్రాజెక్టు కాబట్టి మూడు నదులు అందులో కలుస్తాయి కాబట్టి నేషనల్ ప్రాజెక్టుగా తీసుకున్నారని అన్నారు. నాగార్జునసాగర్ 35 లక్షల ఎకరాల సాగుబడి ఉంటే, దానిని ఒప్పుకోలేదు. హీరాకుడ్‌ను ఒప్పుకోలేదు. దేనినీ ఒప్పుకోలేదు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు జలయజ్ఞం తీసుకున్నారు, వాటిని కంపేర్ చేసుకుని, రెండు రివర్స్‌ను కలుపుతామని చెబుతున్నారు. ఇంతవరకు ఇండియాలో రెండు నదులను కలిపి, సంపదను పొందడానికి, నీళ్ల పొలాలకు తేవడానికి ఇంతవరకు ఏ రాష్ట్రం ప్రయత్నం చేయలేదు. ఎక్కడ జరిగినా, ఏ నదిమీద ఆ నదికి జరిగింది. ముఖ్యమంత్రిగారు చేస్తున్నపని రెండు నదులను కలపడం ఒక్కటే కాదు. భారతదేశానికి ఉన్న పెద్దనది గంగ, దక్షిణాదిన ఇంత పెద్ద నదులు ఎక్కడా లేవు. మహారాష్ట్ర నుండి కర్ణాటక మీదుగా వచ్చే ఈ నదులను ముందు

కలపడానికి, ఎవరికీ ఇబ్బంది లేకుండా అడుగుతున్నాను. దానికి ఈ రోజు ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా తీసుకుని కేంద్రప్రభుత్వానికి ఈజీ చేస్తున్నాము. దీనిని మనం రెండు మూడు సంవత్సరాలలో అందించలేకపోతే మన మన్‌మోహన్ సింగ్‌గారు ఎక్కడ అడిగినా బియ్యం దొరకవు. థాయ్‌ల్యాండ్‌లో కూడా ప్యాడీ తగ్గిపోయింది. ప్రపంచానికి బియ్యం ఇవ్వడానికి, ఉంటే గోధుమలు ఉండవచ్చు గానీ, బియ్యం వచ్చే పరిస్థితి లేదు. అందువలన మన్‌మోహన్ సింగ్‌గారిని ఈ సభాముఖంగా నేను అడిగేది may be I am a small man. But, still మనమంతా వైఎస్‌ఆర్ గారి వెనుక నిలబడి ఉన్నాము. దేశం కోసం నిలబడి ఉంటున్నాము, రాజకీయాలకు కాదు, ఇందులో రాజకీయాలు లేవు. సంపద గురించి మాట్లాడుతున్నాము. ఒక సమావేశం ఐ సి ఆర్‌లో జరిగితే నాతోపాటు ఎంవిఆర్ రావుగారు కూడా అప్పుడు వచ్చారు. అందులో మన సైంటిస్ట్ మాట్లాడుతూ, మేము చాలా పేదవాళ్లము, బాగా సంపద లేదని అంటే, దానికి రష్యన్ సైంటిస్ట్ ఏమన్నారంటే, “How are you poor? ప్రపంచంలో కెల్లా అదృష్టవంతులు మీరు, మాకు ఆరు నెలలు నదులు ప్రవహించడం జరగదు, మీకు ప్రతిరోజూ వాటర్ ప్రవహిస్తుంది” అని చెప్పారు. ఇది లిక్విడ్ గోల్డ్, దానిని హార్వెస్ట్ చేసుకుని పండించుకోవడంలో ఉందని 20 సంవత్సరాల క్రిందట ఒక రష్యన్ సైంటిస్ట్ ద్వారా తెలుసుకున్నాను. ముఖ్యమంత్రిగారు తీసుకున్న మాట ఇది రాజకీయంగా కానేకాదు. కాకపోతే అనేకమంది అనేక భాష్యాలు చెప్పుకోవచ్చు. మాకు సంబంధం లేదు. మేము చూసేది 8 కోట్ల మందికి వచ్చే సంపద, దానిని ప్రధానమంత్రిగారు గమనించి ఈ నేషనల్ ప్రాజెక్టును తీసుకుంటే తప్ప ఈ బడ్జెట్ ఏదయితే తీసుకున్నామో, ఇందులో మనకు రిలీఫ్ ఉండదు. వస్తుందనే ఆశతో రోశయ్యగారు దీనిని పెట్టడం జరిగింది.

హౌసింగ్‌లో కూడా తగ్గించారు అని మాట్లాడారు, ఇప్పుడు ఉన్నదానిని బేస్‌చేసుకుని వేరే వేరే సెంట్రల్ గవర్నమెంట్ ప్రాజెక్టులు కూడా కలుపుకుంటే మనం గతంలో చేసిన వాగ్దానాలు నిలబెట్టుకోగలుగుతాము అనేమాట హౌసింగ్ మీద మాట్లాడేటప్పుడు చెప్పడం జరిగింది. అన్నింటికంటే ముఖ్యం మూడవ విషయం చెప్పాలని ఆగిపోయాను. హెల్త్ లేనిదే ఏమీ చేయలేము. అన్నీ పోయినా ఫరవాలేదు చివరకు ఆరోగ్యం పోతే ఏమీ ఉండదు. ఈ రోజు ముఖ్యమంత్రిగారు చేసేపని....., నాకు అనుమానం ముఖ్యమంత్రిగారు చేసేపని ముఖ్యమంత్రిగారికి తెలియదని అనుకుంటాను. ఈ మాటంటే ముఖ్యమంత్రిగారికి కోపం రావచ్చు. మీరు చేస్తున్న పనివలన వేలాది గ్రామాలలో వచ్చిన సోషల్ ఛేంజ్ ఏమి జరుగుతున్నదో మీకు తెలియదు. ఈ మాట గర్వంగా అంటున్నాను. ఎందుకంటే ప్రతిరోజూ రూ.3 కోట్ల 50 లక్షలతో1100 శస్త్రచికిత్సలు జరుగుతున్నాయని అన్నారు. ప్రపంచంలో ఎక్కడయినా వినగలిగామా? రష్యా, చైనా మనలను ఛాలెంజ్ చేయగలరా? ఈ విషయంలో అమెరికా కూడా ఛాలెంజ్ చేయలేదు. ఇది చూసి, వింటూ వుంటే ముఖ్యమంత్రిగారు దీనిగురించి తిరిగి ఆలోచించుకున్నారా, ఇంకొక పనికి వెళ్లారా అని అనుకుంటున్నాను.

మ.12.40

ఒక రోజున నేను ఒక గ్రామానికి వెళ్లాను. అక్కడ గ్రామంలో మా వాళ్లవి 3000 ఎకరాలు ఆక్రమించుకున్నారు. నేను చాలా సంవత్సరాల తరువాత అక్కడకు వెళ్లాను. ఆ మాటా ఈ మాటా మాట్లాడిన తరువాత ముఖ్యమంత్రి గారి విషయాలు వచ్చాయి. మీకు ఏమి కావాలో చెప్పమని అడిగాను. వారు చెప్పినదేమిటంటే, మాకు తెల్లవారి లేచిన దగ్గర నుంచి అన్నీ ముఖ్యమంత్రి గారే ఇస్తున్నారు, మాకు ఏమి కావాలో తెలియదని అన్నారు.

గతంలో సైకిళ్లు ఇచ్చారు. ఇప్పటి పరిస్థితి ఏమిటంటే, దళిత వాడలో 40 మోటర్‌సైకిళ్లు వున్నాయి. గ్రామంలో వున్న రెండు పేటలలో చూసుకుంటే సుమారు 100 మోటారు సైకిళ్లు వున్నాయి. బియ్యం ఇస్తున్నారు, ఆరోగ్యం ఇస్తున్నారు, కాల్వలకు నీరు ఇస్తున్నారు, ఏది కావాలంటే అది వస్తోంది, ఇంకేమి కావాలని వారడిగారు. ఆ సందర్భంలో నేను కొంచం ఎమోషన్ ఫీల్ అయిన మాట వాస్తవం . అసలు ముఖ్యమంత్రి గారికి ఎట్లా తెలుస్తున్నాయి, ఆయన ఎట్లా చేస్తున్నారని నేను అనుకుంటూ వుంటాను. తెల్లవారి లేచిన దగ్గర నుంచి ఇందిరాగాంధీ స్కీమ్స్ అని, ఇందిరాగాంధీ ఇళ్లని చెబుతూ వుంటారు కదా ముఖ్యమంత్రి గారు, ఇవన్నీ ఆయనకు ఎట్లా తెలుస్తాయని అనుకుంటూ వుంటాను.

రాజీవ్‌గాంధీ గారు చనిపోయారు, ఇందిరా గాంధీ గారు కూడా చనిపోయారు. ముఖ్యమంత్రి గారు రాత్రిపూట భోజనం చేసి పడుకున్న తరువాత రాజీవ్ గాంధీ గారు, ఇందిరా గాంధీ గారు ఆయనకు కలలో కనపడతారు. వారిని కలసి పేద వారికి ఏమి అన్యాయం జరిగిందని చెబుతున్నారో తెలియదు. ఈ పేద వర్గాల వారికి అన్యాయం జరిగిందని చెబుతున్నారో తెలియదు. ఉదయం లేచి రోశయ్య గారూ ఈ పనులు చేయండని చెబుతున్నారు. అట్లాగే ఇంకొక మంత్రి, లక్ష్మయ్య గారూ ఈ పనులు చేయండని చెబుతున్నారు, ఇక్కడ కాల్వలు కావాలని అంటున్నారు.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, మా వెంకట్రావు గారూ నేనూ, we were colleagues in the college and now, we are on the opposite sides, I know him. ఇప్పుడు ఆయన వేరే ఆర్గనైజేషన్‌లో వున్నారు. ఆయన ప్రారంభించినప్పటి నుంచీ running threat is left of centre. He was sometime in Indian politics. When everybody is discussing about left centre, you also know it ఇప్పుడు ఆ రోజులు పోయాయి, కొత్త పరిస్థితి వచ్చిందని డిస్కషన్ జరుగుతున్న సందర్భంగా ఆయన వారి పద్ధతులలో, రాజశేఖర రెడ్డి గారు చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ, ఆయనలో మార్పు వచ్చింది, స్టేట్స్‌మన్ అయ్యారు, అందరి గురించి ఆలోచినస్తున్నారనే విషయం కూడా చెప్పారు. అట్లాగే జలయజ్ఞం గురించి కూడా చెప్పారు. మనమంతా ఒకటే. వెంకట్రావు గారు చెప్పినట్లుగా, ఈ రాష్ట్రం కోసం, రాష్ట్రంలో వున్న ప్రజలకు ఏ ప్రయత్నం ద్వారా అయినా సరే త్రాగునీరు, సాగునీరు అందిస్తూ వుంటే నిండు మనసుతో బలపరచడానికి అపోజిషన్ సిద్ధంగా వుంది.

మా వైపు నుంచి చెప్పదలచుకున్నదేమిటంటే, చిన్న చిన్న పొరపాట్లు చేసినా, common interest is to protect the State interest. ఇందులో సెకండ్ ఒపీనియన్ లేదు. గోదావరి జలాలు కాని, ఇంకా చిన్నా పెద్దా నదులు పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఏ రకమైన హెల్ప్ పొందాలన్నా, అరమరికలు లేకుండా ఎవరు ఎప్పుడు కోరితే అప్పుడు మేము సహకరించడానికి సిద్ధంగా వున్నాము. అట్లాగే ఈ రాష్ట్రం వైపు నుంచి ప్రయత్నాలను ముమ్మరం చేసి, రాష్ట్ర ప్రజల అవసరాల కోసం త్రాగునీరు, సాగు నీరు అందించడానికై ప్రాజక్టులను తేవాలని అంటున్నాము.

మేము చెప్పేది, రైపేరియన్ రైట్స్, స్టేట్స్ రైపేరియన్ రైట్స్, జిల్లాల రైపేరియన్ రైట్స్ వున్నాయి. పరీవాహక ప్రాంతాలలో వున్న వారిని ముందర శాటిస్‌ఫై చేయాలి కదా. అట్లా చేయకుండా ఆ నీటిని ఎక్కడికైనా తీసుకువెళుతుంటే అపార్థాలు వస్తాయి. ఈ ప్రాంతానికి నీటిని ఇచ్చి ప్రతి ఒక్క ఎకరాన్ని సేద్యంలోకి

తీసుకురావడానికి మీరు చేసే ప్రతి ప్రయత్నాన్నీ మేము బలపరచడానికి సిద్ధంగా వున్నాము. ఇందులో సెకండ్ ఒపీనియన్ అవసరం లేదు. ప్రతిపక్షాల వారిని ఢిల్లీకి తీసుకువెళతారని చెప్పినట్లుగా గుర్తు. We are all for one purpose. There is no dispute at all. కాని మా ఫ్రెండ్ ఫిలాసఫీలోకి వెళ్లిపోయి, ఆ భాగం మాత్రమే టచ్ చేస్తున్నారు. రెండో భాగాన్ని కూడా చూడాలి కదా.

శ్రీ ఎస్. విజయరామరాజు : మీరు నారాయణ గారికి కూడా చెప్పండి.

(నవ్వులు)

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : తప్పకుండా చెబుతాను.

MR CHAIRMAN: He has extended support and compliment for the work done by the Government.

శ్రీ పాలడగు వెంకట్రావు : సర్, నేను చెబుతున్నది కొంత ట్రాక్ తప్పింది. 1100 ఆపరేషన్లు ప్రతి నిత్యమూ జరుగుతున్నాయంటే ఆ డాక్టర్లు ఆపరేషన్లు కండక్ట్ చేసే తీరు కూడా గమనించాలి. ఎందుకంటే ఏదో ఆపరేషన్ చేసామంటే చేసామని కోసి పారెయ్యడం కాదు. పేషంట్లకు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా చాలా బాగా కల్పిస్తున్నారు. ఆపరేషన్ పూర్తయిన పేషంట్లకు పోస్ట్ ఆపరేటివ్ కేర్ గవర్నమెంట్ కల్పిస్తోంది. నేను పేపర్లలో చదివాను. పేదవారితో మాట్లాడినపుడు వారు అడిగారు, ఇన్ని విషయాలు ముఖ్యమంత్రి గారికి ఎట్లా తెలుస్తున్నాయని అడిగారు. నేను చెప్పాను, లేదయ్యా, రాత్రిపూట వారికి ఇందిరాగాంధీ గారూ, రాజీవ్ గాంధీ గారూ కూడా కనపడతారు, ఆయన పొద్దుటే లేచి వచ్చి .................

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ఒక్క అక్షరం కూడా నేను ఎక్కువ చెప్పడం లేదు. ఉన్న వాస్తవ విషయాలను మాత్రమే చెబుతున్నాను. ఉదయాన్నే లేచి ముఖ్యమంత్రి గారు ఏదైనా మీటింగ్‌లో ఏ సబ్జక్ట్ గురించి మాట్లాడితే దానిని గురించి నేను తెలుసుకుంటున్నాను. అప్పుడు అక్కడ వున్న పేద వారు ఏమన్నారంటే, మాకు కావలసినవి మాకు అందుతున్నాయి, మా అవసరాలన్నీ తీరిపోతున్నాయి, మమ్మల్ని కాపాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి జేజేలు చెప్పాలని వారు చెప్పడం జరిగింది. అంటే గ్రామాలలో వుండే నిరుపేద తన గురించి ఏమనుకుంటున్నాడో ముఖ్యమంత్రి గాంకి తెలిసే అవకాశం లేదు. వారి చుట్టూ మంత్రులు, ఎం.ఎల్.ఏలు, మరొకరూ, మరొకరూ వుంటూ వుంటారు. అది తెలియాలంటే ముఖ్యమంత్రి గారు కూడా .............

( అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్ : భౌతికంగా ఇక్కడ వున్నా, అన్ని విషయాలనూ తెలుసుకుంటూ వుంటారు.

శ్రీ పాలడుగు వెంకట్రావు : అట్లాగే మహిళలకు సంబంధించిన విషయాలను చూసినట్లయితే జరిగిన విషయాలు చాలా వున్నాయి. అదంతా చెప్పకూడదు. అంతకు ముందు ముఖ్యమంత్రి గారు డ్వాక్రా మహిళలకు

కావలసిన పావలా వడ్డీకే రుణాలంటే నిజంగా నాకు అర్థం కాలేదు. ఒక రోజు ముఖ్యమంత్రి గారి పబ్లిక్ స్పీచ్ విన్నాను. అరగంటకు పైగా సాగింది ఆ మీటింగ్. అంటే వడ్డీ పావలా ఇవ్వడం కాదు, ప్రభుత్వం మిగిలిన ఇంటరెస్ట్ ఏదైతే వుందో అంతా జమ కడుతుందని అర్థమైంది. డ్వాక్రా మహిళలను ఎంకరేజ్ చేసి, బాంకుల దగ్గరకు పంపించి వారి చేత రుణాలను ఇప్పిస్తుంది ఈ ప్రభుత్వం. రెండో వైపు ఆ బాధ్యతలను నెత్తిన వేసుకుని అన్ని వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం తరపున కడుతున్నారు. ముఖ్యమంత్రి గారికి నేను రెండోసారి మనవి చేస్తున్నాను.

మ. 12.50

ఈ వచ్చిన రెవెల్యూషన్ చూస్తే తెలుస్తుంది. మహిళా మంత్రులు ఇక్కడ ఉన్నారు. I request them to go to the villages during nights, i.e. after 8 p.m. or 9.00 p.m. and sit with them for about 3 to 4 hours. అసలు వారు డ్వాక్రా డబ్బు ఏమి చేసుకుంటున్నారు, వారి ఇళ్లల్లో ఏమి మార్పులు వచ్చాయో చూడాలి. బ్యాంక్ డబ్బు ఏదయితే రూ.4 లక్షలు డ్వాక్రా గ్రూప్ తీసుకున్నది ఉన్నదో అది నాకు తెలుసు. ఈ డబ్బును ఒక్క రూపాయి కుడా వారు వృధా చేయడం లేదు. పూర్వం సినిమాకి వెళ్లేవారు. ఇప్పుడు వెళ్లడం లేదు. ఎప్పుడయితే భార్య ఉన్నతంగా సంపాదనలోకి వచ్చిందో భర్త కూడా ఇంట్లో ఉంటున్నాడు. ఇద్దరూ కలిసి వారి బిడ్డల గురించి మాట్లాడుకుంటున్నారు. ఈ సోషల్ ఛేంజ్ నేను నమ్మలేదు. నాకు సోషల్ ఛేంజ్ గురించి బాగా తెలుసు. కానీ ఈ సోషల్ ఛేంజ్‌ను చూడడానికి ఇందిరాగాంధిగారు లేరు. ఆమె బ్రతికి ఉంటే బాగుండేది. కానీ ఆమె లేదు. ఈ రోజు పిల్లలను చదివిస్తున్న పద్ధతి చూస్తే, నెహ్రూగారుబ్రతికి ఉంటే బాగా ఉండేదని అనిపిస్తుంది. ఐఐటి, విష యంలో వారు వచ్చారు. ఆ రోజు వారుమాట్లాడుతూ ఉంటె, పిల్లలను క్వశ్చన్స్ అడగుమంటే, ప్రియాంక, రాజీవ్, రాహుల్ పేర్లు చెప్పారు. అక్కడ నిలబడిన 20 మందిలో 12 మంది ఈ పేర్లతో ఉన్నారు. ఇంత సోషల్ ఛేంజ్. ఒక్కో మనిషి మీద రూ.1,000, రూ.1,500, రూ.2,000 వరకూ ఖర్చు పెట్టి వారిని ఏ.సి రూమ్స్‌లో పెట్టి నిత్యం విద్య వైపు మరల్చినపుడు కటిక పేదవారు ఈ విధంగా బాగా చదువుకుని పైకొచ్చారు. నెహ్రూగారు బ్రతికి ఉంటే బాగుండేదని అనిపించింది. వారు ఎప్పుడు ఏ మాట చూసినా ఫ్యూచర్ సిటిజెన్స్, భారతదేశం మీదిఅని అనేవారు. ఆ మాట అంటూ ఉంటె, నాకు కళ్ల ముందే పెద్ద భారతదేశం ఉందనే స్వప్నం కనిపించేది. ఈ పిల్లలు 10,12 సంవత్సరాలు ఉన్నప్పుడే అమోఘమైన ఊహను మనసులో పెట్టుకున్నారు. విద్యకు సంబంధించి, మహిళా అభ్యు న్నతికి సంబంధించి, భూముల పంపిణీకి సంబంధించి చూస్తే, ఈ మూడు ప్రొడక్టివ్ ఏరియాస్. ఈ మూడు కలిసి ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రపంచంలో ఒక గొప్ప రాష్ట్రంగా భారత దేశంలోనే కాదు, ప్రపంచంలో అందరికి ఏది కావాలంటే అది ఇచ్చేటట్లు ఉన్నాయి. ఫుడ్ కావాలంటే ఫుడ్, విద్య కావాలంటే విద్య, శాస్త్రవేత్తలు కావాలంటే శాస్త్రవేత్తలు ఈ విధంగా దేశానికి ఇచ్చే దిశలో ఆంధ్ర రాష్ట్రం తీర్చి దిద్దబడుతుందని ఖచ్చితంగా ముందుకు వెళతామనే మాట ఈ బడ్జట్ ఆధారంగా మనవిచేస్తున్నాను. ఈ విషయానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు ఎవరినయినా సోషల్ సైంటిస్ట్‌లను 4,5 గురిని బయటకు పంపించి మన రాష్ట్రంలో రిపోర్ట్స్ తెప్పించమనండి. మంత్రులలో ఒకరిని పరిశీ లించమనండి. ఒక చిన్న రైతుకు ఒక ఎకరం ఉంటే, (మంత్రుల వైపు చూస్తూ) ఉదాహరణకి బొత్సాగారికి 100 ఎక రాలు ఉందనుకుంటే, పక్కన ఉన్న అతను ఒక్క ఎకరం కూడా రేపు నాకు ఉంటుందో, లేదో అనుకుంటాడు. పేద వారికి ఆ విధమైన భయం ఉందని చెబుతున్నాను. నేను చాటుగా విన్నది చెప్పాను. నేను పుట్టుకతోనే భూస్వా మిని. ఇప్పుడు పేదవాడి గుడిసెకి రాత్రిపూట వెళ్లి వారు కలోగంజో పెట్టుకుని తింటూ మాట్లాడుకున్నప్పుడు చూసినట్లయితే తెలుస్తుంది. ఈనాడు ముఖ్యమంత్రిగారు పట్టాలు ఇచ్చారు. ఎన్ని ఇచ్చారో తెలియదు. లక్షలాది ఎకరాల భూమి పట్టాలు ఇచ్చారు. ఈ రోజు తమ భూముల్లో కొత్త ట్రాక్టర్స్ కొనుక్కొని వారంతా సంతోషపడుతు న్నారు. నో ట్యాక్స్ బడ్జట్అనే దాని మీద చాలా గొప్పగా చెప్పుకుంటున్నారు. ఇందాక నాగేశ్వరరావుగారు అన్నట్లుగా రోశయ్యగారు సెంటరిస్ట్ కాదు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: నేను అలా అనలేదు. Left of the centre blocks అన్నప్పుడు అన్నాను. Even today, I am for left.

(అంతరాయం)

శ్రీ పాలడుగు వెంకట్రావు: ఢిల్లీలో విషయం. రోశయ్యగారు చాలా కన్జర్వేటివ్ మ్యాన్. ఎవరు పడితే వారు ఏమి చెప్పినా పెద్దగా తీసుకోరు. కనీసం ట్రాన్స్‌ఫర్ విషయమయినా కూడా ఇక్కడున్న ఏ ఎంఎల్‌సిలయినా చేసు కొని ఉంటారన్నది నాకు అనుమానమే. నేను వారిని 35 సంవత్సరాల నుండి ఎరుగుదును. 1972లో ఎంఎల్‌సిగా ఇక్కడకు వచ్చినప్పుడు, మంత్రిగా ఉన్నప్పుడు, లేనప్పుడు నేను మాత్రం ఒక తొడిమంతైనా, కొంచెమయినా వారితో పని చేయించుకోలేదు. అంటే వారంతా స్ట్రిక్ట్‌గా రూల్స్ ఫాలో అవుతారు. శెక్రటరీల మధ్య ఇరుక్కోవడం ఎందుకుఅని ఎక్కడ కూడా తప్పు చేయని వ్యక్తి వారు.

మిస్టర్ ఛైర్మన్: మంచిదే కదా.

శ్రీ పాలడుగు వెంకట్రావు: ఎక్కడా కూడా వారు డీవియేట్ కాలేదు. ఢిల్లీలో వారంటే చాలా గౌరవం. నాకు అనుభవంలో ఉన్నది ఒక విషయం నేను చెబుతాను. నేను చాలా సార్లు అటువంటి సందర్భాలు చవిచూ సాను. నేనూ ప్రణబ్ ముఖర్జీగారు స్నేహితులం. ఒకసారి రోశయ్యగారు నిలబడి ఉంటే, ఇక్కడకు రండిఅని రోశ య్యగారిని పిలిచారు. నేను వెనకాలే అలాగే ఉండిపోయాను. ఆయన ముందుగా కూర్చున్నారు. మరొక పెద్ద మనిషి పి.వి. నరసింహారావుగారి వద్దకు వెళ్లినా రోశయ్యగారికి పెద్ద పీటే. ఆంధ్రప్రదేశ్ నుండి ముఖ్యమంత్రిగారి తరువాత రోశయ్యగారిదే ఆ స్థానం. దానికి కారణం వారికి అన్ని అంశాలలోఉన్న అపార అనుభవమే. పార్టీలో ఉన్న అనుభవం, బడ్జెట్ ప్రవేశపెట్టడంలో అనుభవం, హుందాతనం ఇవన్నీ కూడా వారికి గౌరవాన్ని తెచ్చిపెట్టాయి. ఇక్కడ నేను తప్పు పట్టడం లేదు. ఈ బడ్జెట్ మాత్రం ఆయన ఇబ్బంది పడకుండా పెట్టిన బడ్జెట్. రూ.16,000 కోట్లు చాలా చిన్న డబ్బు. అనేక డిపార్ట్‌మెంట్స్ ఉన్నాయి, ఇంకా పూల్ చేసుకోవలసింది ఉంది. పేర్లు చెబితే బాగుండదు. ఇంకా మన రాష్ట్రం నుండి నిధులు రైజ్ చేసుకోవచ్చు. దీనిని ఆధారం చేసుకొని మరొక రూ.16,000 కోట్లు బయట నుండి తెచ్చుకోవడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను.

సంక్షేమ కార్యక్రమాలు రెండు రకాలున్నాయి. వెంటనే వారికి సంక్షేమం ఇవ్వడం, రెండవది వారు నిలబడి పెద్దవారు కావడం. ఈ దేశంలో ఒకరి మీద ఆధారపడి బ్రతికేవారు చాలా మంది ఉన్నారు. సంక్షేమంలోఇవి ఉంటాయి. నో ట్యాక్స్ బడ్జెట్ అనేది నాకు సంతోషంగా లేదు. ట్యాక్స్ ఉండాలి. ముఖ్యమంత్రిగారికి తమ ద్వారా ఒక విషయం మనవిచేయదలచాను. రూ.2,000 కోట్లు డెల్టా ఆధునికీకరణకు ఇచ్చారు. ఇంతకుముందు చెన్నా రెడ్డిగారి సమయంలో ప్రపంచబ్యాంక్ నుండి రూ.700 కోట్లు వచ్చాయి. రూ.400 కోట్లు మనం జమ చేసి రూ.1100 కోట్లు డెల్టా మీద ఖర్చు పెట్టాము. ఈ రోజు రికార్డ్స్ లేవు. ఎన్.టి.రామారావుగారు మండల వ్యవస్థ పెట్టిన తరువాత రికార్డ్స్ సరిగ్గా లేవు.

మ. 1.00

ఈ రోజున డెల్టాకి కనీసం ఒక వంద రూపాయలు కట్టమనండి. లేక ఒక యాభై రూపాయలు కట్టమనండి. కనీసం భూమి ఎక్కడుందో తెలుస్తుంది. లేకపోతే, కొన్నాళ్లు పోయిన తరువాత అమెరికా నుంచి వస్తాడు, భూమి ఎక్కడుంది అని అడుగుతాడు. కాబట్టి నేనేమంటున్నానంటే ముఖ్యమంత్రి గారిని ఒక యాభై రూపాయలు ఈ

నలభై లక్షల ఎకరాలకో, ఒక యాభై లక్షల ఎకరాలకో ఒక వంద రూపాయలు కట్టమంటే, చాలా ఫ్రీగా హ్యాపీగా కడతారు. అట్లాంటి ఏరియాల్లో మీరు డబ్బులు తీసుకోవడానికి అవకాశముంది. సొంతం ఫ్రీగా వదిలేసి, సొంతం సొసైటీని మేం చేసి పెడతాం మీకు అనే ఈ ధోరణి చాలా ప్రమాదకరమైనటువంటి ధోరణి. మీరు చేసిపెడుతున్నారు. హ్యాపీగా వుంటున్నాడు. తిరిగి మళ్లీ మిమ్మల్నో, నన్నో లేక వేరొక పార్టీనో విమర్శించే దశుంది. కాదు ఈ సొసైటీలో ఎవరైతే పెద్దవాళ్లున్నారో, పెద్దవాళ్లు అంటే మీకు అర్థమవుతుంది. వాళ్లందరూ కూడా ఖచ్చితంగా ఈ సమాజానికి కట్టుబడి తిరిగి వాళ్లు చేయవలసిన అవసరముందని నేను అడుగుతున్నాను. అందువల్ల, 16 వేల కోట్ల రూపాయలు పెద్ద ఎమౌంట్ కాదు, వసూలు చేసుకోవచ్చు. కేబినెట్ మంత్రులందరూ వున్నారు కాబట్టి నేను మనవిచేస్తున్నాను. ఫైనల్‌గా ఒక్క విషయం చెప్పేసి నేను కూర్చుంటాను.

అధ్యక్షా, కేజీ బేసిన్ గ్యాస్‌కు సంబంధించి ముఖ్యమంత్రి గారు రాసిన లెటర్ కూడా నేను కంప్యూటర్‌లో తీసుకున్నాను. ఏ ముఖ్యమంత్రి గారు కూడా ఇంత ధైర్యంగా రాయలేరు. కావాలంటే పేపర్లు ఇస్తాను. ఇంత బోల్డ్‌గా ఎవరూ రాయలేదు. మన్మోహన్ సింగ్ గారికి ఆయన రాశారు. ఈ గ్యాస్‌ను మనం ఆనాడే 'మీరు చేసుకోండి, డ్రిల్ చేయండి, గ్యాస్ బయటకు రాగానే మీ ఖర్చులు మీకిస్తాం, కావాలంటే ఇంకొక ఐదు రూపాయలు ఎక్కువ ఇస్తాము, కానీ గ్యాస్ మాత్రం మాదే. కావాల్సిన పద్ధతుల్లో మేం ఉపయోగించుకుంటాము'ని చెప్పుంటే, ఈ రోజున ఈ రాష్ట్రానికి ఈ ఖర్మ పట్టేది కాదు. నరేంద్ర మోడి వచ్చి ఇక్కడ విమర్శించాల్సిన ఖర్మ పట్టేది కాదు. మొన్న ఎలక్షన్లలో ఏమన్నాడో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోండి. మామూలు మాటలు కావవి, గుండెలు చీల్చే మాటలు మాట్లాడాడు. ఎక్కడ నుంచో ఇక్కడకు వచ్చాడు, పబ్లిక్ మీటింగ్‌లో మాట్లాడుతున్నాడు. మీరు గుడ్డివాళ్లు, అందుకనే ఆ గ్యాస్ మాకొస్తుందన్నాడు. ఈ గ్యాస్ తీసుకోవడం మీకు కుదరలేదన్నాడు. అంటే నేను ఎవరినీ ఆపాదించలేను. ఈ మాటలను ఛానెల్స్ వాళ్లు కూడా చూపించారు. నేను పబ్లిసిటీ ఇవ్వడం కాదు, మనం నష్టపోయాము. ఆ రోజున తీసుకున్నటువంటి నిర్ణయం ఏదైతే వుందో, ఆ నిర్ణయం ఈ రోజున ఆంధ్రదేశాన్ని ఆర్థికంగా ఇబ్బందిపెడతా వుంది. ఎట్లా అయితే, నేషనల్ ప్రాజెక్టులు మనం కావాలన్నామో, ఈ గ్యాస్ ఏదైతే వుందో అది కూడా మన సొంత సొత్తు, దేశ సంపద, దేశానికి ఎంత బాధ్యత వహించాలో అంత మనం వహిద్దాము. కానీ దేశ సంపద వాళ్లు తీసుకుపోయి అక్కడ మాత్రం ప్రాజెక్టులు పెట్టుకుని, దాని ద్వారా వచ్చేటువంటి బై ప్రోడక్ట్లు వాళ్లు తీసుకుని, ఇక్కడ మాత్రం మనకి ఉత్తిగా ఎప్పుడన్నా మీకు కావాలంటే నాలుగు ఫ్యాక్టరీలకు ఇంత గ్యాస్ ఇస్తామనంటే ఒప్పుకోవడానికి ఆంధ్రదేశం సిద్ధంగా లేదు. దీన్ని నేను మనవిచేస్తున్నాను. ఈ బెంచ్ నుంచి I am not prepared to accept it. ముఖ్యమంత్రి గారు రాసినటువంటి ఏ లెటరైతే వుందో, ఈ లెటర్ వెనుక మొత్తం ఆంధ్రదేశాన్ని నిలబెట్టగలం. ఈ రోజున మన్మోహన్ సింగ్ గారు తిరిగి ఆలోచించుకోవాల్సిన అవసరముంది. రిలయన్స్‌కు గులాం చేయడానికి గాని, రిలయన్స్ 'ఈ దేశం మొత్తాన్ని మేం రెండు భాగాలుగా పంచుకుంటామని గాని, మొత్తం ఆంధ్రదేశమంతా మాది, మేం తీసుకెళతాం' అని సవాలు చేయడం గాని, సాగేటువంటి మాట కాదు. నేను చెబుతున్నాను. కాంగ్రెస్ వాడిగా చెబుతున్నాను. ఒక పౌరుడిగా చెబుతున్నాను. రిలయన్స్ తన ధోరణిని మార్చుకోవాలి. ఇది దేశ సంపదనుకుని, అందులో నీకేదన్నా భాగం కావాలంటే తీసుకోగాని ఈ కృష్ణా బేసిన్ ఏదైతే వుందో, ఈ సముద్ర గర్భమేదైతే వుందో, అది మీ తాత ముల్లె కాదు, ఇది భారతదేశం యొక్క ముల్లె అని చెప్పడానికి సిద్ధంగా వున్నాం...

(అంతరాయం)

నేను అందుకే మనవి చేస్తున్నాను. ఇది చిన్న విషయం కాదు, ఆడుకునే విషయం కాదు. ఈ బడ్జెట్ ఏదైతే వుందో ఐదు బడ్జెట్‌లు మనం పెట్టుకోవచ్చు. ఆ గ్యాస్ మనకు రావాలి. మన ఇంటింటిలో దీపం వెలగాలి,

మన ఫ్యాక్టరీలకు మనం పెట్టుకోవాల్సిన అవసరముంది. ఒట్టి గ్యాస్ అంటే గ్యాస్ మాత్రమే కాదు. ఇందులో అనేక బై ప్రోడక్ట్సు కూడా తీసుకోవడానికి అవకాశముంది. 20 బైప్రోడక్ట్సు తీసుకోవడానికి ఆస్కారముంది. చివరికి మామూలుగా పేపర్ కాగితం ఏదైతే వుందో, చిన్న ప్లాస్టిక్ కాగితం పాలిమర్స్ దాకా, ఎండ్ పాయింట్ దాకా తీసుకునే అవకాశం వుంది. కాబట్టి, పెద్దలు ముఖ్యమంత్రి గారు ఇక్కడున్నారు. I want to make it very clear that the whole state stands behind you and the whole educated people of Andhra Pradesh are behind you.

MR. CHAIRMAN: This House stands behind you (addressing the Hon'ble Chief Minister).

SRI PALADUGU VENKAT RAO: Not only this House, the entire students' community is behind you. ఆల్‌రెడీ వైజాగ్‌లో ఆంధ్రా యూనివర్సిటీ స్టూడెంట్స్ వచ్చి బయట డెమాన్‌స్ట్రేట్ చేయడం జరిగింది. ఎవరినో బెదిరించాలని కాదు. We are not prepared to accept the conditions of Reliance. ఆ కండీషన్స్‌ను మనం డిక్లేర్ చేయాలి. మన ముఖ్యమంత్రి గారు చెప్పాలి. ఎవరికెంత గ్యాస్ ఇచ్చారనేది ముఖ్యమంత్రి గారి చేతుల్లోంచి వెళ్లాలి. కావాలంటే కేవలం పార్టిసిపేట్ చేయొచ్చు గాని, ఈ ముఖ్యమంత్రి గారిని కాదని, మేము గ్యాస్ తీసుకెళతాం మావీ ఈ హక్కులంటే మాత్రం, ఆకాశం మీ హక్కు కాదు, సముద్రం మీ హక్కు కాదు అనేది మనవి చేస్తూ, ఈ బడ్జెట్‌ను ఎవరైతే ప్రవేశపెట్టారో పెద్దలు శ్రీ కె. రోశయ్య గారికి మరీ మరీ నేను కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు డా. కె. నాగేశ్వర్ గారు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కోరుతూ, తమ స్థానం వద్ద నిలబడ్డారు)

MR. CHAIRMAN : Nageswar garu, I will call you again.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, కాంప్లిమెంట్ చెబుదామని.

MR. CHAIRMAN: Everybody is complementing the Chief Minister. Please sit down. Now, the House is adjourned to meet at 10.00 a.m., tomorrow.

(Then the House adjourned at 1.08 p.m., to meet again at 10.00 a.m., on Wednesday, the 29th July, 2009)